# మహానాడు

జనం గుండె చప్పుడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 21, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం






## జగన్ 'భూ'కైలాస్

# డ్రామా బట్టబయలు

- వైసీపీ 'భూమి' బద్దలయింది!
- వైసీపీ గుండెల్లో మళ్లీ 'భూ'కంపం
- బీజేపీని బద్నామ్ చేసే జగన్ వ్యూహం బూమెరాంగ్
- ల్యాండ్ టైటలింగ్ యాక్టును బీజేపీపై నెట్టేసిన జగన్ అండ్ కో
- సాక్షి ఢిల్లీ ప్రతినిధి ఆర్టీఐతో వెలుగులోకి వచ్చిన వాస్తవం
- ఆ యాక్టు గురించి తమకు తెలీదన్న నీతి ఆయోగ్
- ఇప్పటిదాకా నీతి ఆయోగ్ పేరుతో డ్రామాలాడిన వైసీపీ
- దానినే సోషల్‌మీడియాలో తిప్పిన అతి తెలివి
- చివరకు బీజేపీపైనే ఎదురుదాడి చేసిన తెగింపు
- ఇప్పుడు ఇరకాటంలో వైసీపీ వ్యూహబృందం
- వైసీపీని చిక్కుల్లో నెట్టిన సాక్షి ప్రతినిధి

(మార్తి సుబ్రహ్మణ్యం)

చెడపుకురా చెడేవు.. తెలివి ఒకరి సొమ్మా.. తొండెపి సుబ్బమ్మా.. అయ్యవారిని చేయబోతే కోతి అయినట్లుంది అన్నది మనకు తెలిసిన పాత సామెతలు. ఇప్పుడు వైసీపీ పుణ్యాన 'అంతకుమించిన' మరో సామెత వెతుక్కోవలసిన వైచిత్రి. ఏపీ ఎన్నికల్లో వైసీపీ గుండెల్లో 'భూ' కంపం సృష్టించిన ల్యాండ్‌టైటలింగ్ యాక్టుపై జగన్, సజ్జల, అజయ్‌కల్లం, విజయసాయిరెడ్డి, బొత్స అండ్ అదర్స్ చేసిన ఓవరాక్షన్‌ను.. వైసీపీ అధికార మీడియా ప్రతినిధే బట్టబయలు చేసి, జగనన్నను జనంలో ముద్దాయిగా నిలిపేందుకు చేసిన ప్రయత్నం, అడ్డం తిరిగిన వైనం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో హాట్‌టాపిక్. అంటే 'లేపి తన్నించుకోవడం' అన్నమాట!

ప్రైవేటు వ్యక్తుల భూములను హక్కుభుక్తం చేసుకునే మాయోపాయంతో, జగన్ రూపుదిద్దిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు ఎన్నికల ప్రచారంలో 'భూ'కంపం సృష్టించింది. చంద్రబాబునాయుడు-పవన్-లోకేష్ .. ఆ చట్టం వల్ల వచ్చే ప్రమాదాన్ని, కాళ్లకుబలపాలు కట్టుకుని తిరిగి మరీ ఓటర్లను చైతన్యం చేశారు. ఫలితంగా ప్రజలు సైతం.. జగన్ సర్కారు తమ భూములకు జిరాక్సు కాపీలిచ్చి, అసలు కాపీలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పు తీసుకుంటున్న భావన కల్పించారు.

అటు ప్రజలు కూడా జగన్ మళ్లీ సీఎం అయితే తమ భూములను స్వాధీనం చేసుకుని, వాటిని గ్యారంటీలుగా చూపించి బ్యాంకుల్లో అప్పులు తీసుకుంటుందని భయాందోళనకు గురయ్యారు. కారణం.. అప్పటికే జగన్ సర్కారు, సచివాలయ భవనాలను కూడా తాకట్టు పెట్టి అప్పు తీసుకోవడమే. పైగా సర్కారు ఇచ్చే జిరాక్సులతో, బ్యాంకులు తమకు రుణాలివ్వవని గ్రహించారు. దానితో భూమి ఉన్న ప్రతి ఒక్కరూ

మిగతా.. 2లో




## ఇదీ 'సాక్షి' ఫలితాల లెక్క!

- 80 సీటొస్తాయన్న సాక్షి బృందం
- సీమలోనే మీసం మెలేసిన వైసీపీ
- మిగిలిన జిల్లాలలో 'అంతంతమాత్రమేనట'
- రాజధానిగా ప్రకటించిన ఉత్తరాంధ్రలో నిరాశనే

(అన్వేష్)

ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎవరి అంచనాలు వేరు వేస్తున్నారు. సర్వే సంస్థలు రకరకాల ఫలితాలిస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఎవరి సర్వేలు వారు చేయించుకుంటున్నాయి. అయితే అధికార వైసీపీ మీడియా చేసిన సర్వేలేమిటి? వచ్చిన నివేదికలు ఏమిటన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొనడం సహజం. ఆ క్రమంలో వైసీపీ అధికార సాక్షి మీడియా బృందం, ఇటీవల యాజమాన్యానికి ఒక నివేదిక ఇచ్చిందట.

మిగతా.. 2లో



## 36 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- ఎమ్మెస్పీ ధరకే తడిచిన ధాన్యం కొనుగోలు
- వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు క్వింటా కు 500 బోనస్
- అమ్మ ఆదర్శ కమిటీ ల ద్వారా పాఠశాల మెయింటెనెన్స్
- తెలంగాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మహానాడు:

హైదరాబాద్: 36 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికే కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 3 రోజుల లోపే రైతు ల ఖాతాలో నగదు జమ చేశాం. ఎమ్మెస్పీ ధరకే తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు క్వింటా కు 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నకిలీ విత్తనాల అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసాం. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల


మిగతా.. 2లో

## కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్

- వరి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఏదీ?
- ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకు 500 చొప్పున బోనస్ చెల్లించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

హైదరాబాద్, మహానాడు:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కింది. నిరుద్యోగులకు నెలకు 4,000 రూపాయల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, మేమా మాట అనలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు వడ్లకు బోనస్ ఇచ్చే విషయంలో కూడా పచ్చి అబద్ధం ఆడి, రైతులను మోసం చేశారు.



మిగతా.. 2లో



## షి'కారు'చేసి సొమ్మివ్వకుండా 'ఐ ప్యాక'ప్?

- ట్రావెల్స్‌కు డబ్బులు ఎగ్గొట్టిన ఐప్యాక్?
- జగన్ భేటీ వెంటనే బెంజిసర్కిల్ దుకాణం బంద్
- భోరుమంటున్న ట్రావెల్స్ యజమానులు
- సర్వేలన్నీ వారి వాహనాల్లోనే చేసిన ఐప్యాక్ టీమ్
- ఎవరిని అడగాలో తెలియక ట్రావెల్స్ యజమానుల గగ్గోలు

(మహానాడు ప్రత్యేక ప్రతినిధి)

కత్తిపట్టినవాడు చివరకు ఆ కత్తికే బలవుతాడన్నది ఫ్యాక్షన్ సామెత. ఏ సోషల్‌మీడియాను అయితే ప్రత్యర్థులపై విపరీతంగా వాడేసే వాడు.. చివరాఖరకు ఆ సోషల్‌మీడియా ట్రోలింగులకే బలవుతాడన్నది ఇప్పటి నయా సామెత. వైసీపీ చేయి పట్టుకుని





మిగతా.. 2లో

## బెంగళూరు రేవ్ పార్టీలో నటి హేమ?

- తాను లేనంటూ వీడియో విడుదల చేసిన హేమ
- తాను కూడా లేనన్న హీరో శ్రీకాంత్
- మంత్రి కాకాణి పేరుతో కారు స్టిక్కర్
- కన్నడనాట తెలుగు కలవరం

బెంగళూరు:

స్థానిక ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో జరిగిన ఒక రేవ్ పార్టీ సినిమా పరిశ్రమను కుదిపేస్తోంది. ఈ పార్టీలో దాదాపు 100 మంది పాల్గొనగా.. అందులో 30 మంది మహిళలు ఉన్నట్లు చెబుతున్నారు. వారిలో మోడల్స్, సినీ నటీమణులున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే అక్కడ డ్రగ్స్ కూడా సరఫరా చేసినట్లు వార్తలు రావడంతో అందరి దృష్టి సినీ పరిశ్రమపై పడింది. కాగా అందులో పాల్గొన్న వారిని



బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరుతో ఒక కారుపై స్టిక్కర్ కూడా ఉండటం సంచలనం రేపుతోంది.

పక్కా సమాచారం మేరకు జరిగిన ఈ దాడిలో తెలుగు క్యారెక్టర్ ఆర్టిస్టు హేమ కూడా పట్టుబడినట్లు సమాచారం. అయితే తాను

మిగతా.. 5లో

## అగ్నివీర్ రద్దు

- రాహుల్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మహానాడు:

తాము అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేసి.. గతంలో మాదిరిగానే సాయుధ దళాలలో రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.



నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న వారణాసి మాత్రమే బీజేపీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. మిగిలిన సీట్లలో తాము విజయం సాధించనున్నట్లు తెలిపారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని, కాంగ్రెస్ దానిని కాపాడేందుకు కృషి చేస్తోందన్నారు.


## రూ.5వేలకు ఓటు అమ్ముకున్న ఎస్సై సస్పెన్షన్

మంగళగిరి:

డబ్బుకు ఓటును అమ్ముకోవద్దని చెప్పాల్సిన ఎస్ఐ తన ఓటు అమ్ముకుని సస్పెండ్ అయ్యారు. మంగళగిరి టౌన్ ఎస్సై ఖాజా బాబుకు ప్రకాశం(డి ) కురిచేడులో ఓటు ఉంది. ఎస్ఐతో ఓటు వేయిస్తామని ఆయన బంధువులు ఓ పార్టీ నాయకుడి నుంచి రూ. 5వేలు తీసుకుని.. ఎస్ఐ కి ఆన్లైన్లో పంపారు.




ఆ తర్వాత డబ్బులు పంచుతూ సదరు నాయకుడు పోలీసులకు చిక్కాడు. విచారణలో ఎస్ఐకి నగదు పంపినట్లు తేలింది. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.




## రేవ్ పార్టీలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కారు?

- కాకాని పేరుతో స్టిక్కర్
- నాకేం సంబంధం లేదన్న మంత్రి కాకాణి
- మరి ఆ స్టిక్కర్ ఎలా వచ్చింది?

బెంగళూరు,మహానాడు:

ఆంధ్ర-కర్నాటకలో సంచలనం సృష్టిస్తున్న రేవ్‌పార్టీ కేసు కొత్త మలుపు తిరిగింది. రేవ్‌పార్టీ

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, మే 2024



## రేవ్ పార్టీలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కారు?

(మొదటిపేజీ తరువాయి..)

తర్వాత బెంగళూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లలో, ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి చెందిన కారు వెలుగుచూడటం సంచలనం సృష్టిస్తోంది. కారుపై వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరుతో, స్టిక్కర్ కూడా ఉండటం మరిన్ని అనుమానాలకు తెరలేపుతున్నాయి. అయితే మంత్రి మాత్రం ఆ కారుతో తనకెలాంటి సంబంధం లేదంటున్నారు.

'ఆ కారుతో నాకెలాంటి సంబంధం లేదు. కారుమీద ఏ స్టిక్కర్ ఉందో నాకు తెలియదు. నాపేరు మీద స్టిక్కర్ ఉందని ఎవరో ఫోన్ చేసిచెబితే తెలిసింది.

నాకు సంబంధం లేని ఘటన గురించి నేను స్పందించను' అన్నారు. నిజంగా మంత్రి కాకాణికి ఆ కారుతో సంబంధం లేకపోతే.. ఆయన పేరుతో స్టిక్కర్ ఎలా వచ్చింది? ఆయన సిఫార్సు చేయకుండానే శాసనసభా కార్యాలయం మరొకరికి స్టిక్కర్ ఇస్తుందా? మంత్రి అనుమతి లేకుండానే కారుపై ఆయన పేరుతో స్టిక్కర్ వస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.


## షి'కారు'చేసి సొమ్ములివ్వకుండా 'ఐ ప్యాక'ప్?

(మొదటిపేజీ తరువాయి..)

నడిపించిన ఐ ప్యాక్ కూడా, ఇప్పుడు అలాంటి సోషల్‌మీడియా ట్రోలింగులకు బలయిపోవడమే విచిత్రం.

వైసీపీ మార్గదర్శి ఐ ప్యాక్ అన్నది బహిరంగమే. రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాల నుంచి, వారి వ్యక్తిత్వ హననం వరకూ అంతా అదే చూసుకుంది. వైసీపీ వారికి ఇచ్చిన కాంట్రాక్టు మరి! దానితో ఐప్యాక్ వేల సంఖ్యలో పేటీఎం దళాలను నియ మించుకుంది. అంటే







టీడీపీ-బీజేపీ-జనసేనపై నెగటివ్‌గా సోషల్‌మీడియాలో పెట్టే ఒక్కో పోస్టుకు.. 5 నుంచి 10 రూపాయ లిస్తారట. వారు కాకుండా కో-ఆర్డినేటర్లు, ఎనలిస్టులు, సర్వే బృందాలు ఇలా బోలెడుమందిని నెలజీతాలు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంది. ఇది కాకుండా సజ్జల భార్గవ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మరో సోషల్‌మీడియా వింగ్ పనిచేస్తుంది.

తెలుగురాష్ట్రాల్లో ప్రజలకు.. గతంలో వివిధ చానెళ్లలో పనిచేసి, కొద్దిగా తెలిసిన ఫేసున్న జర్నలిస్టులు, పెద్ద గొంతేసుకుని అరిచే జనరలిస్టులు, మూతి ముప్ఫయ్ వంకర్లు తిప్పుతూ విశ్లేషించే ఏకవీరులు మరికొంతమంది, సాయంత్రమయితే కళ్లెదుట ఏం జరుగుతుందో, తామే తెలుసుకోలేని, పక్కన మరొకరుంటేగానీ నడవలేని ఎన లిస్టులకు.. రాష్ట్ర ఉపాధి హామీ పథకం కింద, నెలకు రెండు నుంచి నాలుగు లక్షల రూపాయల జీతాలిచ్చి, వారిని ప్రత్యర్థి పార్టీలపై ఉసిగొల్పి, వైసీపీకి సానుభూతి పోగేయడమే ఈ 'శ్రమదళాల' పని.

వీరిలో కొందరు ఎనలిస్టుల ముసుగులో, వివిధ చానెళ్ల కో ఆర్డినేటర్లను పట్టుకుని డిబేట్‌లో కూర్చుని, ప్రముఖులయి పోతారు. మళ్లీ వారు ప్రతిపక్షాలపై వ్యతి రేకంగా మాట్లాడిన వీడియోలనే కట్ చేసి, వైసీపీకి సానుభూతి పోగేసేందుకు వాటిని జనం మీదకు వదులుతుంటారు. వీరిలో దాదాపు 99 శాతం జర్నలిస్టులు కమ్ జనరలిస్టులు పొరపాటునయినా ఏపీకి వెళ్లి, క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన పాపాన పోరు. హైదరాబాద్‌లోనే కూర్చుని, ఏపీలో తమకు తెలిసిన జర్నలిస్టులకు ఫోన్లు చేసి, ఇక్కడే ఒక వంట వండిస్తారంతే. అది వేరే కథ.

వీరికంటే తెలంగాణ సీనియర్ నేత గోనె ప్రకాశరావే బెటర్. ఆయన ఒక చిన్న బ్యాగ్, పైన టవల్ వేసుకుని ఆంధ్రా అంతా తిరిగి, సర్వే చేసొచ్చారు. ఆయన నిజమైనే జర్నలిస్టయితే.. హైదరాబాద్‌లో తీరికూర్చుని, టీవీ స్టుడియోల చుట్టూ- ఒక చిన్నగదిలో సెల్‌ఫోన్లతో యూట్యూబులు నడిపే వారు జనరిస్టులేనన్నది సీనియర్ పాత్రికేయుల ఉవాచ.

ఇన్ని విన్యాసాలకూ మార్గదర్శి అయిన ఐప్యాక్.. ఇప్పుడు బోలెడన్ని కష్టాల్లో ఉందని అదే సోషల్‌మీడియా కోడై కూస్తోంది. వైసీపీ గెలుపు అవకాశాలపై సర్వే చేసిన ఐప్యాక్ దళాలు తిరిగేందుకు కార్లు సమకూర్చింది. అలా షి'కారు'చేసిన ట్రావెల్స్‌కు.. ఐప్యాక్ డబ్బులివ్వకుండా దుకాణం సర్దేసిందన్నది, ఇప్పుడు సోషల్‌మీడియాలో గుప్పు మంటున్న వార్త. వందల సంఖ్యలో కార్లు సమకూర్చిన ట్రావెల్స్ యజమానులు, బెజవాడ బెంజిసర్కిల్‌లోని ఐప్యాక్ ఆఫీసుకు కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేదట. అయితే అధికార పార్టీ కదా.. లేటయినా లేటెస్టుగానయినా డబ్బులిస్తారులే అని సర్దుకుపోయారట.

అయితే ఇటీవల పోలింగ్ ముగిసిన సందర్భంలో.. వైసీపీ అధినేత-సీఎం జగనన్న బెంజిసర్కిల్ ఆఫీసుకు వేంచేసి, మనం గతంలో కంటే ఎక్కువ సీట్లతో గెలవబోతు న్నామని స్పీచ్ ఇచ్చి వెళ్లిపోయారు. వెళుతూ వెళుతూ.. అక్కడి 'అక్కషెల్లెమ్మలతో షిక్కటి షిరునవ్వులు షిందిస్తూ' సెల్ఫీలు కూడా తీసుకున్నారు. జగనన్న అలా వెళ్లిపోయారో లేదో.. ఐప్యాక్ దుకాణం సర్దేశారట. ఉద్యోగుల నుంచి పెన్ డ్రైవ్‌లు, ల్యాప్‌ట్యాపులు, గట్రాలూ తీసేసుకుని 'సెలవులిచ్చాం. పండగచేసుకో'మని పంపించేసి, ఆఫీసుకు తాళాలే సుకున్నారట.

ఈ విషయం తెలియని ట్రావెల్స్ యజమానులు ఐప్యాక్ ఆఫీసుకు వెళితే, అక్కడున్న తాళం వారిని చూసి కిసుక్కున నవ్వి వెక్కిరించిందట. దానితో నెత్తీనోరూ కొట్టు కోవడం వారి వంతయింది. ఈ విషయం ఎవరికి చెప్పాలి? ఎవరికి చెప్పాలో తెలియక.. ఉత్తి పుణ్యానికి కార్లు ఇచ్చినందుకు తమ చెంపను తామే వాయించు కున్నారట. అన్నట్లు.. అసలు ఐప్యాక్ ఆఫీసును పావనం చేసే జగ నన్న షెడ్యూలు వాయిదా పడిందట. అయితే ఆ విషయం మీడియాలో రావడంతో, తప్పనిసరై అక్కడి వెళ్లారన్నది సోషల్‌మీడియాలో తిరిగిన వార్త. అసలింకా ఐప్యాక్‌కు, ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన 50 కోట్లు ఇవ్వలేదన్నది మరో కథనం. ఇవన్నీ ఏవిధంగా ఐప్యాక్.. సోషల్ మీడియాలో వైసీపీ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా కథనాలను వండి వార్చిందో, సేమ్ టు సేమ్.. ఈ వార్తలు కూడా అలాగే నడవడమే వింత-విశేషం.

## జగన్ 'భూ'కైలాస్ డ్రామా బట్టబయలు


(మొదటిపేజీ తరువాయి..)

పోలింగ్‌రోజున, వైసీపీపై ఆగ్రహంతో మూకుమ్మడిగా కూటమికి ఓటెత్తి జైకొట్టారు.

అయితే.. ల్యాండ్ టైటలింగ్ యాక్టు తమ కొంప కొల్లేరు చేయబోతోందని గ్రహించిన వైసీపీ వ్యూహబృందం, కూటమిపై ఎదురుదాడి చేసింది. 'ఇది కేంద్రంలోని బీజేపీ తెచ్చిన చట్టం. చంద్రబాబుకు దమ్ముంటే ఈ చట్టం గురించి అమిత్‌షా ఎదుట మాట్లాడగలరా?' అని జగన్ ఎదురుదాడి చేశారు. సలహాదారు సజ్జల, విజయసాయి రెడ్డి, బొత్స అండ్ అదర్స్ సైతం.. భూములు కొన్న చంద్రబాబు-పవన్-పురందేశ్వరికి ప్రభుత్వం ఒరిజనల్స్ ఇచ్చిందా? జిరాక్సు కాపీలిచ్చిందా? అని అర్ధం లేని ప్రశ్నలు సంధించారు.

అసలు ఈ చట్టంతో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని, బీజేపీ ప్రభుత్వం నీతిఆయోగ్ ద్వారా రూపొం దించిందని బట్టకాల్చి బీజేపీ నెత్తిన వేశారు. దానితో తెరపైకొచ్చిన బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్.. ఈ చట్టంతో బీజేపీకి సంబంధం లేదని, జగన్ అక్రమాలను బీజేపీపైకి నెట్టి తప్పించుకుంటున్నారని ధ్వజ మెత్తారు. సర్కారుకు దమ్ముంటే నీతిఆయోగ్ సిఫార్సులను బయటపెట్టాలని, దినకర్ చేసిన సవాలుకు వైసీపీ గళ ధారుల నుంచి ఇప్పటిదాకా జవాబులేదు.

ఈ వాద ప్రతివాదాల నడుమ పోలింగ్ కూడా ముగి సింది. అయితే కొద్దిగా ఆలస్యంగానయినా.. వైసీపీ ఆడిన 'భూ'కైలాస్ డ్రామా అడ్డం తిరిగింది. దానికి కారణం ఎవరో కాదు. ఆ పార్టీకి చెందిన సాక్షి మీడియాలో పని చేస్తున్న ఓ ఢిల్లీ జర్నలిస్టే! నీతిఆయోగ్‌ను అడ్డుపెట్టుకుని, కూటమిని ఇరుకునపెట్టి ప్రజల ముందు ముద్దాయిగా నిలబెట్టే అతుత్సాహంతో, సదరు జర్నలిస్టు నీతిఆయోగ్‌కు ఆర్టీఐ కింద ఒక దరఖాస్తు చేశారు. ఒకవేళ ఈ చట్టాన్ని తామే సిఫార్సు చేశామని నీతిఆయోగ్ చెబితే, దాన్ని అడ్డుపెట్టుకుని కూటమిని దెబ్బకొట్టాలన్నదే ఆ శు



F.No-11(1)/C/2024-WR
Government of India
NITI AAYOG
Water and Land Resources Division

Sansad Marg, New Delhi
Dated : 16-05-2024

To,

Shri Venkatesh Nagilla
INS-402, Opp. Constitution Club
Rafi Marg, New Delhi-110001

Subject : Information sought under the RTI Act,2005.

Sir,

Kindly refer to your RTI Application dated 07.05.2024 (Reg. No. PLCOM/R/E/24/00144). In this regard, information is as furnished below:

| Information Sought | Reply |
| --- | --- |
| 1. What are the objectives and benefits of Land Titling Act which was drafted and recommended to States by Niti Aayog. | 1. The objective of the draft Land Titling Act is to provide for establishment, administration, and management of a system of title registration of immovable properties, to amend relevant acts and matters connected therewith or incidental thereto. |
| 2. What are the benefits to land owners and farmers with this act. | 2. The benefit is to provide conclusive title over any type of immovable property |
| 3. Is there a possibility to grab farmers land with Land Titling Act. | 3. No |
| 4. Are there any measures or incentives being taken by the NITI Aayog and the Central Government to implement this Act in all the states. | 4. The Draft Act was shared with Department of Land Resources and States. |
| 5. How is the land Titling Law brought by the AP Government as per NITI Aayog recommendations | 5. No information available. |
| 6. Will the lands go the government account due to this Land Titling Law do farmers need government permission to sell land ? | 6. In the context of AP Land Titling Act, no information available. |

2. If you are not satisfied with the reply, you may appeal to the First Appellate Authority, Ms. Varina Nathani, Deputy Secretary, Room No.451, NITI Aayog, Sansad Marg, New Delhi-110001 under Section 19(1) of the Right to Information Act 2005 within 30 days of the receipt of this letter.

Yours faithfully,
Ravinder Bains
(Ravinder Kaur Bains)
Under Secretary/CPIO
Tele : 011 23096748

Copy to : RTI Section, NITI Aayog, Sansad Marg, New Delhi

నకానందం అన్నమాట! అయితే వైసీపీ మీడియా ఉత్సాహం బూమెరాంగయింది. అదెలాగంటే..

ఏపీలో నీతియోగ్ సిఫార్సుల మేరకు తీసుకువచ్చిన ల్యాండ్‌టైటలింగ్ యాక్టు చట్టం ఎలా ఉందని ఢిల్లీ సాక్షి టీవీ ప్రతినిధి వెంకటేష్ నాగిల్ల ఆర్టీఐ కింద ప్రశ్న వేశారు. అందుకు మాదగ్గరఎలాంటి సమాధానం లేదని నీతిఆయోగ్ స్పష్టం చేసింది.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు అమలకు నీతి ఆయోగ్-కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని అని ప్రశ్నించారు. దానికి 'నీతి ఆయూగ్ భూవనరుల విభాగంతోపాటు అన్ని రాష్ట్రాలకు కేవలం ముసాయిదాను మాత్రమే పంపించా మని" సమాధానమిచ్చింది.

రైతులు తమ భూములు అమ్ముకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరమా? అన్న మరో ప్రశ్నకు.. "అక్కడి ల్యాండ్‌టైటలింగ్‌యాక్టులో ఏముందో మాకు తెలియదు. దానికి సంబంధించిన సమాచారం మా దగ్గర లేద"ని చెప్పింది. అంటే ఏపీలో జగన్ సర్కారు తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు గురించి, తమకు ఏమీ తెలియ దని అదే నీతిఆయోగ్ చెప్పడంతో.. వైసీపీ గళధారులు "పిత్తిన పేరయ్యల్లా" గమ్మున కూర్చోవలసి వచ్చింది.

నిజానికి నీతి ఆయోగ్ ఈ డ్రాఫ్టును, ఏపీకి 2019 డిసెంబర్ 26న పంపించింది. అయితే జగన్ సర్కారు ఈ బిల్లును 2019 జులై 26న కేంద్ర ఆమోదానికి పంపింది. అంటే ల్యాండ్ టైటలింగ్ యాక్టును ముందే రూపొందించి, అసెంబ్లీలో ఆమోదించిన జగన్ సర్కారు.. ఎన్నికల సమయంలో కేంద్రంలోని బీజేపీ భుజంపై తుపాకీ పెట్టి, బాబు-పవన్‌ను పేల్చే మాయోపాయానికి తెరలేపినట్లు స్పష్టమయింది.

ఇదంతా సాక్షి ప్రతినిధి ఆర్టీఐ కింద దరఖాస్తు చేయకపోతే, నిజాలేమిటన్నది ప్రజలకు తెలిసేది కాదు. 'ఇది కేంద్రం పంపించిన బిల్లే'నంటూ సలహాదారు సజ్జల, అజయ్‌కల్లం జమిలిగా చేసిన విమర్శలను, మేధావి వర్గం తొలుత నిజమేనని నమ్మింది. అందుకుతగినట్లుగానే వైసీపీ సోషల్‌మీడియా సైన్యం కూడా, కేంద్రం రాష్ట్రానికి పంపిన ముసాయిదాని సోషల్‌మీడియాలో తిప్పింది. దానితో మేధావులు కూడా నిజమే కామోసనుకున్నారు.

కానీ చంద్రబాబునాయుడు తన ఎన్నికల ప్రచార సభలో.. ఆ యాక్టుతో వచ్చే ముప్పును వివరించి, ఆ కాపీలను తగలబెట్టడంతో భూములున్న ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రగిలేందుకు కారణమయింది. సో.. ల్యాండ్ టైటలింగ్ యాక్టు వెనుక నిజాలు బయటపెట్టేందుకు సహకరించిన, వైసీపీ మీడియా ఢిల్లీ ప్రతినిధికి.. ఎన్డీయే కూటమి కృత జ్ఞతలు చెప్పకపోతే కళ్లుపోతాయి మరి!

## కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్

(మొదటిపేజీ తరువాయి..)

రైతులు పండించిన వరి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటను అమ్మకానికి సిద్ధపడి బోనస్ కోసం ఎదురు చూస్తుండగా, వారందరి ఆశలు అడియాసలు చేస్తూ కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని, అది కూడా వచ్చే సీజన్ నుంచి ఇస్తామని మంత్రులు ప్రకటించడం అత్యంత బాధాకరం.

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 90 శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారు. పది శాతం పండే సన్న వడ్లకు మార్కెట్లో మంచి డిమాండు ఉంటుంది. సన్న వడ్లకు మద్దతు ధర కంటే చాలా అధికంగా మార్కెట్లో ధర వస్తుంది. కానీ దొడ్డు రకం బియ్యానికే గిట్టుబాటు ధర రాదు. కాబట్టి బోనస్ ఇవ్వాల్సింది దొడ్డు రకం వడ్లకే. అలా కాకుండా కేవలం సన్న రకాలకే బోనస్ ఇస్తాం, అదీ వచ్చే సీజన్ నుంచి ఇస్తామనడం రైతులను దగాచేయడమే. తాజాగా మంత్రుల ప్రకటనతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల, వ్యవసాయాభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశు ద్ధి లేదని స్పష్టమైపోయింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావాలనే దురుద్దేశంతో ఇచ్చినవే తప్ప రైతుల మేలు కోసం చేసే కార్యక్రమాలు కావని తేలి పోయింది. ఎకరానికి రూ.15,000 రైతు భరోసా సాయం ఇస్తామని, వ్యవసాయ కూలీలకు 12వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామనే హామీలను కూడా ప్రభుత్వం ఇప్పటి దాకా అమలు చేయని విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రెండు లక్షల రూపాయల రుణమాఫీ గురించి కూడా వాయిదాలు పెట్టడమే తప్ప నేటి వరకు అమలు చేసింది లేదు. కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకు 500 చొప్పున బోనస్ చెల్లించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## 36 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటిపేజీ తరువాయి..)

మెయింటెనెన్స్ చేస్తాం. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు, విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీధర్ బాబు కమిటీ వేశాం. అన్నారం,సుంధిళ్ళ ,మెడిగడ్డ బ్యారేజ్ లలో నీటి నిల్వ చేయకూడదని ఎన్డీఎస్ ఎ రిపోర్ట్ ఇచ్చింది. బ్యారేజ్ ల సేఫ్టీ పై ఎక్స్ పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటాం. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతాం. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేయడానికి అవకాశం ఉంటె పరిశీలించాలని కేబినేట్ నిర్ణయించింది.

జూన్ 2కు తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తాం. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తాం.. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించాం.

## ఇదీ 'సాక్షి' ఫలితాల లెక్క!

(మొదటిపేజీ తరువాయి..)

ఆ ప్రకారంగా.. రాయలసీమలోని ఉమ్మడి కడప-కర్నూలు-చిత్తూరు-అనంతపురం జిల్లాల్లోని 52 నియోజకవర్గాల్లో.. వైసీపీకి 35 సీట్లు రావచ్చని సాక్షి బృందం అంచనా వేసిందట. ఇక ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని 34 నియోజకవర్గాల్లో, కేవలం 10 సీట్లే రావచ్చని నివేదిక ఇచ్చిందట. కృష్ణా-గుంటూరు జిల్లాల్లోని 33 నియోజకవర్గాల్లో 8 సీట్లు మాత్రమే దక్కవచ్చట. అంటే వైసీపీ అధికారంలోకి రావడం కష్టమని సొంత మీడియా బృందాలే తేల్చేసినట్లు స్పష్టవుతోంది. పైగా రాజధాని అంటూ ఊదరగొట్టిన విశాఖ -ఉత్తరాంధ్రలో వైసీపీ పనితీరు అంతంతమాత్రమేనని స్పష్టం చేసినట్టయింది.

ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 6, నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో 6 స్థానాలు వైసీపీకి దక్కవచ్చని నివేదిక ఇచ్చిందని సమాచారం. విశాఖ జిల్లా అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోనే, వైసీపీకి రెండు నుంచి నాలుగుస్థానాలు రావచ్చని పేర్కొన్నట్లు తెలుస్తోంది. నంద్యాల జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 3 సీట్లు టీడీపీకి రావచ్చని చెప్పిందట.

ఇదిలాఉండగా.. కడప కాంగ్రెస్ ఎంపీగా పోటీచేసిన జగన్ చెల్లెలు షర్మిలారెడ్డికి అనుకూలంగా భారీ స్థాయిలో క్రాస్‌ఓటింగ్ జరిగిందట. కడప-కమలాపురం-పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గాల్లో , పూర్తి స్థాయిలో షర్మిలకు అనుకూలంగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా కడప జిల్లాలోని 7 సెగ్మెంట్లలో ముస్లిం-క్రైస్తవులు, ఎక్కువ శాతం షర్మిలకే ఓటు వేసినట్లు నివేదిక ఇచ్చారట. ప్రతి చర్చిలోనూ షర్మిలకే ఓటు వేయాలని క్రైస్తవ మత పెద్దలు పిలుపునిచ్చారు.

ఇక క డపలో కాంగ్రెస్ నుంచి మైనారిటీ అభ్యర్థి బరిలో నిలవడం, వైసీపీ అభ్యర్థి కూడా ముస్లిం కావడంతో, అక్కడ మైనారిటీ ఓట్లు చీలి టీడీపీ అభ్యర్థి గెలిచేందుకు కారణమవుతోందని పేర్కొన్నట్లు సమాచారం. అదీకాకుండా వైసీపీ అభ్యర్థి సోదరుడు, హిందువులపై చేసిన వ్యాఖ్యలతో, హిందువులంతా పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చేందుకు కారణమయిందట. కడప జిల్లాలో 4 సీట్లు టీడీపీకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది.

ఇక ఒంగోలు పార్లమెంటులో వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డికి, స్థానికేతరుడన్న కారణంతో ఆయనకు వ్యతిరేకంగా-టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి అనుకూలంగా, భారీ స్థాయిలో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు నివేదించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీకి వైసీపీకి ఓటువేసిన వారంతా, పార్లమెంటుకు మాత్రం మాగుంటకు, క్రాస్ ఓటింగ్ చేసినట్లు నివేదించారట. అందుకు వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు కూడా సహకరించారని తెలుస్తోంది.

అటు నెల్లూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని, ఆయనకు అనుకూలంగా కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు చెప్పారట. నర్సరావుపేటలో వైసీపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌కు ఓటేసిన యాదవులు, అసెంబ్లీకి మాత్రం టీడీపీ అభ్యర్థులకే ఓటేసినట్లు నివేదిక సమర్పించినట్లు సమాచారం.

అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి బూడిముత్యాలనాయుడుకు, కొప్పుల వెలమ వర్గమంతా దన్నుగా నిలవడంతో ఆయన గెలవడం ఖాయమని, సాక్షి బృందం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. లోకల్-నాన్‌లోకల్, వెలమ-కొప్పుల వెలమ నినాదం వైసీపీ అభ్యర్థికి అక్కరకొచ్చినట్లు వివరించారట. బూడి ముత్యాలనాయుడు బీసీ వెలమ, సీఎం రమేష్ ఓసీ వెలమ కావడమే దానికి కారణం.

పైగా బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ వెంట.. గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ నాయకులే ఎక్కువగా ఉండటం.. ఆయన కడప నుంచి ఎక్కువమందిని దిగుమతి చేసుకోవడం.. బీజేపీ స్థానిక నేతలను భాగస్వాములను చేయకపోవడం వంటి కారణాలు, వైసీపీని గెలిపిస్తాయని నివేదిక ఇచ్చారట. అయితే టీడీపీ బీజేపీ-జనసేన శ్రేణులు, బీజేపీ అభ్యర్థికి పూర్తి స్థాయిలో సహకరించారట. బీజేపీ అభ్యర్థి గట్టిపోటీ ఇచ్చినప్పటికీ వైసీపీ అభ్యర్థి విజయం ఖాయమని స్పష్టం చేసిందట.

ఇక అనకాపల్లి పార్లమెంటు పరిధిలో వైసీపీ, 2 నుంచి 4 అసెంబ్లీ స్థానాలు గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. తర్వాత ఉత్తరాంధ్రలో విజయనగరం జిల్లాలోనే వైసీపీకి సంతృప్తికర స్థానాలు వస్తాయని, శ్రీకాకుళంలో ఒకటి లేదా రెండు స్థానాలకు మించి వచ్చే అవకాశాలు లేవని, సాక్షి మీడియా బృందం నివేదిక ఇచ్చినట్లు సమాచారం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, మే 2024

## మా కాల్ డేటా బయటపెట్టేందుకు సిద్ధం.. వైసీపీ నేతలు కాల్ డేటా బహిర్గతం చేయగలరా?

- ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా స్వామి భక్తి చూపిస్తున్న సీఎస్
- మీడియాపై తప్పుడు కేసులు
- పోలీసు వ్యవస్థ దిగాజారేలా ప్రవర్తిస్తున్న అధికారులు
- జవహర్ రెడ్డి, సీతారామాంజనేయులు, రఘురామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిల డైరెక్షన్ లో
- అక్రమ కేసులు పెడుతున్న అధికారులు
- విశాఖలో మహిళలపై జరిగిన దాడి అన్ని మీడియాల్లో వచ్చింది
- కుట్రపూరితంగా నేడు డీసీపీ కనుసన్నల్లో కంచర్లపాలెం స్టేషన్ లో కేసులు పెట్టారు
- అడ్డగోలు ఎఫైఆర్ లపై సిట్ దృష్టి పెట్టాలి.. వెంటనే డీజీపీ స్పందించాలి
- పోలీసుల చెర నుండి పారిపోయిన ఎమ్మెల్యే పిన్నెల్లి అతని సోదరుడిని అరెస్ట్ చేయాలి, తాడిపత్రి, తిరుపతిలో రక్తపాతానికి కారణమైన వారిని పట్టుకోవాలి
- అరాచకాలకు కారకులైన వైసీపీ నేతలను అరెస్ట్ చేయాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

**మంగళగిరి,మహానాడు:**
తాడేపల్లి ప్యాలెస్ నుండి సజ్జల రామకృష్ణా రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలు ఇచ్చే ఆదేశాలకనుగుణంగా చీఫ్ సెక్రటరీ పనిచేస్తున్నాడని.. చీఫ్ సెక్రటరీ ఆదేశాలకనుగుణంగా యంత్రాంగం నడుస్తోందని.. అందుకే రాష్ట్రంలో ఎన్నికల తరువాత అరాచకం తాండవించిందని... దాన్ని చూపించిన మీడియాపై తప్పుడు కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరిటీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ..

చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో నడుస్తున్న యంత్రాంగం మీడియామీద కూడా కేసులు పెట్టేంతగా దిగజారారు. ఆపధర్మ ముఖ్యమంత్రి లండన్ వెళ్లిన తరువాత కూడా చీఫ్ సెక్రటరీ స్వామి భక్తి చూపిస్తున్నారు. లండన్ లో ఉన్న ముఖ్యమంత్రి సంతోషం కోసం కేసులు నమోదు చేస్తున్నారు. విశాఖలో బాధితులు గోడుచెప్పుకున్నారు. ఎన్నిల తరువాత జరిగిన హింస అది. డబ్బులు తీసుకోలేదని ఓటు వేయలేదని మహిళలపై వైసీపీ నేతలు దాడి చేశారు. దానిపై డీసీపీ ప్రెస్ మీట్ ను కూడా మీడియా చూపించింది. తరువాత విష్ణుకుమార్ రాజు ఆ ఘటనపై ప్రెస్ మీట్ పెడితే దాన్ని లైవ్ చూపించిన ఈటీవీని ఏ1గా ఏబీఎన్ ను ఏ2గా ఏ3గా విష్ణుకుమార్ రాజులపై కేసులు పెట్టారు. ఇది మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే.

అన్యాయాన్ని వివరిస్తే కేసులు పెట్టడం దారుణం. పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. మీడియా మీద పెట్టిన సెక్షన్లు చూస్తే ఆశ్చర్యం కలుగులుంది. జగన్ స్వామి భక్తితో విశాఖ కంచర్లపాలెం పోలీస్టేషన్ ఖ్యాతి రాష్ట్రం దాటి దేశం వెళ్లి పోతుంది. డీసీపీ సత్తిబాబు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్నాడు. అడ్డగోలుగా ఎఫైర్ లు కట్టాడు. దీనిపై వెంటనే సిట్ దృష్టి పెట్టాలి. ఎలక్షన్ కమిషన్ స్పందించాలి. డీజీపీ దీనిపై వివరణ ఇవ్వాలి. దీనికి చీఫ్ సెక్రటరీ బాధ్యత తీసుకోవాలి.

ఈరోజుకు కూడా డీజీపీ అధికారం నడుస్తున్నట్లు కనిపించలేదు. ఇక్కడ నుండి రీలీవ్ అయిన అధికారులు ధనుజయ్ రెడ్డి, సీతారామాంజనేయులు, రఘురామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని నడిపిస్తున్నట్లు ఉంది.



మాచర్ల, నరసరావుపేట, తాడిపత్రి, తిరుపతిలలో ఎన్నికల తరువాత, ఎన్నికల ముందు జరిగిన హింస కావాలని చేసిన కుట్రే. ఎక్కడైతే అధికారుల మార్పు జరిగిందో అక్కడ రక్తపాతాన్ని సృష్టించారు. ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి కుట్ర, వైసీపీ కుతంత్రాలను పారదర్శకంగా ఈటీవి, ఈనాడు, ఆంధ్రజ్యోతిలు జనాలకు ముందుకు దీసుకు వచ్చాయి. విశాఖలో మహిళలపై జరిగిన దాడి కళ్లకు కట్టినట్లు చూపిస్తే... బాధ్యత గల ప్రజా ప్రతినిధి దానిపై ప్రెస్ మీట్ పెడితే కేసులు పెట్టి ప్రతికా స్వేచ్ఛను కట్టడి చేయాలని చూడటం దారుణం.

ముఖ్యమంత్రి డైరెక్షన్ లో, సజ్జల డైరెక్షన్ లో చీఫ్ సెక్రటరీ నడుస్తున్నారు. చీఫ్ సెక్రటరీ తీరులో ఏ మార్పు లేదు. ఏం చేయాలో అదే చేస్తున్నాడు. పించన్లు సచివాలయాల్లో ఇస్తే వృద్ధులు ఇబ్బంది పడతారని మేము చెప్పినా సచివాలయాల చుట్టూ, బ్యాంకుల చూట్టూ పింఛన్ దారులను తిప్పి ఇబ్బంది పెట్టారు. నేడు మీడియాపై కేసులు పెట్టే విధంగా సీఎస్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పనిచేస్తుంది. దీన్ని కట్టడి చేయాలని ఈసీని కోరుతాం. సిట్ కూడా పారదర్శకంగా పనిచేయాలి.

అధికార పక్షంతో అంటకాగడంతో నేడు కొంత మంది పోలీసులు అధికారులను ఒకే స్థాయి అధికారులు వచ్చి విచారిస్తుంటే తలలు దించుకునే పరిస్థితి వచ్చింది. బాధితుల గొంతు వినిపించడం నేరమా? మీడియా ప్రశ్నలకు మీ దగ్గర సమాధానాలు ఉన్నాయా? వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం. డీసీపీ కనుసన్నల్లో మీడియాపై విశాఖ కంచర్లపాలెం పోలీస్ స్టేషన్లో పెట్టిన కేసులపై విశాఖ సీపీ వివరణ ఇవ్వాలి. విశాఖ పోలీసులు పెట్టిన చాలా సంఘటనలు ఈటివి, ఏబిఎన్ లు చూపించాయి. ఆరోజు రాని ఎఫైఆర్ లు ఈ రోజు ఎందుకు వచ్చాయి ?

ఎన్నికల్లో ఓట్లు వేయలేదనే కక్షతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డైరెక్షన్ లో దాడి చేశారు. దాడిని చూపించిన మీడియాపై అక్రమంగా కేసులు పెట్టారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి పోలీసులు అధికారుపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరుతాం. సిట్ దృష్టికి తీసుకెళ్తాం. మా కాల్ డేటా బయట పెడతామని టీడీపీ నేతలు మీడియా ముందుకు వచ్చి దౌర్యంగా చెబుతున్నారు. వైసీపీ నేతలకు ఆ దమ్ము దౌర్యం ఉందా. తప్పు చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలి.

## మహిళలపై వైసీపీ మూకల దాడి హేయం

- బాధితులకు అండగా నిలిస్తే కేసులు పెడతారా?
- రాష్ట్రంలో ఆటవిక పాలన
- బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్

**విజయవాడ, మహానాడు:**
విశాఖ ఘటనను ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్ సోమవారం ఒక ప్రకటనలో ఖండిరచారు. ఎన్నికలలో విశాఖ పట్టణం ఉత్తర అసెంబ్లీ నియో జకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, అలాగే టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌కు ఓటు వేశారన్న అక్కస్సుతో విచక్షణ రహితంగా ఒక గృహంలోకి చొరబడి మహిళలపై, బాలింతరాలిపై పైశాచికంగా వైకాపా మద్దతుదారులు దాడి చేశారన్నారు. దారుణానికి ఒడిగట్టిన వారి మీద చర్యలు అటుంచి బాధితులకు అండగా నిలిచిన బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, ఆ దారుణాన్ని ప్రజల ముందు ఉంచిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి 41ఏ నోటీసులు ఇవ్వడం ఆటవిక న్యాయమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇంకా పోలీసు శాఖలో కొంతమంది జగన్ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని పిస్తుంది. తాడిపత్రిలో డీఎస్పీ చైతన్య ఉదంతం అనంతరం విశాఖలో కూడా అలాంటి వ్యవహారమే నడుస్తుందా అనే అనుమానం వస్తుందన్నారు. పాత కుటుంబ కలహాలుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తిరుపతిలో పులివర్తి నానిపై దాడి చేసి ఆ దాడిని బాధితులపై నెపం నెట్టే ప్రయత్నం చేశారని, అలాగే భీమిలీలో తమకు ఓటు వేయలేదని ఒక కుటుంబంపై వైకాపా మూకల



ఆధ్వర్యంలో దాడి కుట్ర చేశారని గుర్తు చేశారు. పాత్రధారులను గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని, దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బాధితులు చెబుతున్నా మీడియాపై కేసులా?

- విశాఖ ఘటనలో పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ

**మంగళగిరి, మహానాడు:**
రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నా యుడు సోమవారం లేఖ రాశారు. విశాఖ కంచరపాలెంలో తమకు ఓటు వేయ లేదన్న కారణంతో ఓ కుటుంబంపై వైసీపీ నేతలు దాడి చేశారని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు వార్తలను ప్రసారం చేసిన మీడియా సంస్థలపై కేసులు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. మీడియాపై కేసులు ఎత్తేసి కేసును తప్పుదారి పట్టించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన హింసపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవడంతో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని, హింసను అరికట్టడంలో విఫలమైన కొందరు పోలీసులపై ఎన్నికల కమిషన్ చర్యలు కూడా తీసుకుందని తెలిపారు. ఈ క్రమంలో తమ తప్పులను కప్పిపు చ్చుకునేందుకు విశాఖలో పోలీసులు మీడియాపైనే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని లేఖలో వివరించారు.

### బాధితులు కూడా చెబుతున్నారు..

వైసీపీకి ఓటు వేయలేదన్న కారణంతోనే తమపై దాడి జరిగిందని బాధితులు కూడా చెబుతున్నారు. వారు చెప్పిన విషయాన్నే మీడియా కూడా ప్రచురించింది. ఈ ఘటనపై విశాఖ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు కూడా మీడియా సమావేశం నిర్వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ పోలీసులు మాత్రం వైసీపీ నేతలతో కలిసి దాడి ఘటనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.




### మీడియాపై కేసులా?

బాధితుల గళం వినిపించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి సిబ్బందితో పాటు బీజేపీ నేత విష్ణుకుమార్ రాజుపైనా కేసులు నమోదు చేశారు. దాడి ఘటనను మీడియా ద్వారా రిపోర్ట్ చేయడమే నేరమన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రసారం చేయడం తప్పెలా అవుతుంది? అని ప్రశ్నించారు. ప్రాథమిక హక్కులను కాలరాస్తూ మీడియాపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకునేలా ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. విశాఖలో ఎన్నికల అనంతరం హింసను అదుపు చేయడంలో విఫలమైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. అలాగే అక్రమ కేసులతో మీడియా గళాన్ని నొక్కే ప్రయత్నం చేసిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి, డీజీపీకి కూడా పంపారు.

## ఏసీబీ వలలో కమలాపూర్ తహసీల్దార్

- రైతు దగ్గర లంచం తీసుకుంటూ చిక్కిన వైనం
- ఆమెపై గతంలోనూ పెద్దఎత్తున అవినీతి ఆరోపణలు
- కార్యాలయంలో మరో మూడు అవినీతి చేపలు
- ప్రతి చిన్న పనికి పైసలు డిమాండ్

**హన్మకొండ, మహానాడు:**
జిల్లాలోని కమలాపూర్ తహసీల్దారు మాధవి రైతు దగ్గర లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. కమలాపూర్ మండలం కన్నూరు గ్రామం కు చెందిన రైతు కసరబోయిన గోపాల్ దగ్గర విరాసత్ రిజిస్ట్రేషన్ కోసం ఆమె రూ.30 వేలు డిమాండ్ చేసింది. రైతు ముందుగా రూ.5 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. సదరు అధికారిపై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. విచారణ చెపడితే అనేక ఆసక్తికర అంశాలు బయటపడే అవకాశం ఉంది. అయితే తహసీల్దారును ఏసీపీ పట్టుకోవడంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో



మరో మూడు అవినీతి చేపలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ప్రతి చిన్న పనికి పైసలు డిమాండ్ చేస్తూ పీడిస్తున్నారని అంటున్నారు.

## ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మొఖ్బర్



**ఇరాన్:** ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్ నియమి తులయ్యారు. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ దీనికి ఆమోదముద్ర వేశారు. అధ్య క్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ తాజాగా హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఉపాధ్యక్షుడిగా ఉన్న మొఖ్బర్‌ను తాత్కాలిక దేశాధ్య క్షుడిగా నియమించారు. రైసీ సంతాప సందేశంలో అలీ ఖమేనీ ఈ విషయాన్ని వెల్లడించారు. అదేవిధంగా దేశంలో ఐదు రోజుల సంతాప దినాలు ప్రకటించారు.

## జూన్ 4న కూటమి విజయోత్సవాలకు సిద్ధం కండి

- వైసీపీ గెలుపు ప్రకటనలు మేకపోతు గాంభీర్యమే
- దాని పతనాన్ని చూసేందుకు దేశం ఎదురుచూస్తోంది
- కూటమి విజయంలో జనసేనదే కీలకపాత్ర
- పూర్తిస్థాయిలో బదిలీ అయిన జనసేన ఓట్లు
- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి

**విజయవాడ, మహానాడు:**
వైసీపీ ప్రభుత్వ పతనాన్ని, ఘోర ఓటమిని చూడటం కోసం దేశం మొత్తం ఎదురుచూస్తోందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. జూన్ 4న ఫలితాల్లో వైసీపీకి 175 సీట్లు వస్తాయంటూ వైసీపీ మంత్రులు రోజుకొక్కరు మాట్లాడటంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నిరంకుశ పాలనపై తమ కోపాన్ని ప్రజలు ఓట్ల రూపంలో తీర్చుకున్నారని పేర్కొన్నారు. వారి గెలుపు జపం మేక పోతు గాంభీర్యమేనన్న విషయం రాష్ట్రంలో ఏ చిన్నపిల్లాడిని అడిగినా చెబుతా రన్నారు. ప్రజలు కూటమికి పట్టం కట్టేందుకే మొగ్గుచూపారన్నారు. కూటమి గెలుపులో జనసైనికుల పాత్ర కీలకంగా మారినట్లు చెప్పారు.



ఎన్నికల సమయంలో అరాచకాలు సృష్టించాలన్న వైసీపీ దుర్మార్గ ఆలోచలకు అడ్డుగోడగా నిలిచిం ది జనసైనికులేనని వ్యాఖ్యానించారు. కొన్నిచోట్ల కూటమి అభ్యర్థులతో సమన్వ య లోపాలున్నా వాటిని పట్టించుకోకుండా జనసేన ఓట్లు పూర్తిగా కూటమికి బదిలీ అయ్యేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేశాయన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలు జూన్ 4న విజయోత్సవ సంబరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం

- సుపీరియల్ కోర్టు జడ్జిగా జయ బాదిగ

**విజయవాడ, మహానాడు:**
అమెరికాలో తెలుగు మహిళకు అరుదైన గౌరవం లభించింది. విజయవాడకు చెందిన జయ బాదిగ శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. కాలిఫోర్నియాలో నియమితులైన తొలి తెలుగు జడ్జిగా నిలిచారు. ఆమె హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించారు. ఈ క్రమంలోనే ఆమె జడ్జిగా నియామకం కావడంతో అక్కడి ప్రవాసాంధ్రులతో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు అభినందిస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, మే 2024

# రెడ్‌జోన్‌గా స్ట్రాంగ్‌రూమ్‌లు

- భారీ బందోబస్తుతో పర్యవేక్షణ
- డ్రోన్స్ ఎగురవేస్తే చర్యలు
- సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీతో నిఘా
- విజయవాడ పోలీసు కమిషనర్ రామకృష్ణ

అమరావతి, మహానాడు:
స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలిపారు. పోలింగ్ సమయంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని వివరించారు. రెండు సీఆర్‌పీఎఫ్, ఆర్మ్‌డ్ పోలీసులు సుమారు 400 మంది పోలీసు బందోబస్తు విధుల్లో ఉన్నారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లోకి అనుమతి ఉన్న వారిని మాత్రమే అనుమతి ఇస్తామని, పేషియల్ కెమెరాల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లకు వచ్చే వారిని గుర్తిస్తున్నామని తెలిపారు. వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఏర్పాటు చేసామని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరా లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో సెక్షన్ 144 అమలులో ఉంది. కర్రలు, మారణాయుధాలతో తిరగరాదని, బాణాసంచా



పేల్చే అనుమతి లేని కారణంగా అవి విక్రయించే షాపులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటించామని, డ్రోన్స్ ఎగురవేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోలీసు శాఖలో పలువురికి పోస్టింగులు

- ఎన్నికల కమిషన్ ఆదేశాలు

అమరావతి, మహానాడు:
పోలీసు శాఖలో పలువురికి పోస్టింగులు ఇస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. నరసరావుపేట డీఎస్పీగా ఎం.సుధాకర్ రావు, గురజాల డీఎస్పీగా సిహె చ్.శ్రీనివాసరావు, పల్నాడు ఎస్బీ సీఐ1గా బండారు సురేష్‌బాబు, ఎస్బీ సీఐ2గా యు.శోభన్‌బాబు, కారంపూడి ఎస్సైగా కె.అమీర్, నాగార్జునసాగర్ ఎస్ఐగా ఎం.పట్టాభిని నియమించింది.

## డయాగ్నోస్టిక్ సెంటర్లలో
# పరీక్షల నిలిపివేత దారుణం

- ఐదు నెలల్లోనే రేవంత్ అటకెక్కించారు
- కేసీఆర్ హయాంలో అన్ని సేవలు అందించాయి
- డయాగ్నోస్టిక్ సిబ్బందికి తక్షణమే జీతాలు చెల్లించండి
- అన్ని రకాల వైద్యపరీక్షలు అందించేలా చూడాలి
- ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణ దయాగ్నస్టిక్ కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పెండిరగ్ జీతాలపై మాజీ మంత్రి హరీష్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజలకు పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు అందించేందుకు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన తెలంగాణ డయాగ్నోస్టిక్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలలోనే కుప్పకూల్చడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 36 దయాగ్నోస్టిక్ కేంద్రాలు ఏర్పాటు చేసి 134 రకాల వైద్య పరీక్షలను అందుబాటు లోకి తీసుకువచ్చి వైద్యసేవల్లో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారు. లక్షలాది నిరుపేద, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం లేకుండా చేసి, నాణ్యమైన వైద్య పరీక్షలను అందించిన దయాగ్నోస్టిక్ కేంద్రాలు ఇప్పుడు నిర్వహణ లోపం తో కొట్టుమిట్టాడుతున్నాయి. సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు కూడా చెల్లించ లేని దుస్థితి. ప్రజారోగ్యం పట్ల కాంగ్రెస్



ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దయాగ్నోస్టిక్స్ కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులకు, సిబ్బందికి ఆరునెలల పెండిరగ్ జీతాలు వెం టనే చెల్లించాలని, దయాగ్నోస్టిక్ కేంద్రాల ద్వారా అన్ని రకాల పరీక్షలు, వైద్య సేవలు ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇకలేరు

- ధ్రువీకరించిన అధికారిక మీడియా
- హెలికాప్టర్ కూలిన ప్రదేశానికి రెస్క్యూ బృందాలు
- మీడియాకు ఫొటోల విడుదల

ఇరాన్: హెలికాప్టర్ కుప్పకూలిన ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిచెందారు. ఈ విషయాన్ని అధికారిక మీడియా ధ్రువీకరించింది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని



జోల్ఫా సమీపంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించింది. అయితే భారీవర్షం, గాలులతో అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. హెలికాప్టర్ కూలిన ప్రదేశానికి చేరుకున్న రెస్క్యూ టీమ్ వారిని గుర్తించింది. ముక్కలైన హెలికాప్టర్ ఫొటోలను మీడియాకు విడుదల చేసింది. ఒక్కరూ ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడిరచారు.

# భార్య కొడుతుందని పోలీసుల ఎదుట భర్త గోడు

- రక్షణ కల్పించాలని ఫిర్యాదు
- పోలీసులు కేసు పెట్టడం లేదని ఆవేదన
- ఇంటికి కూడా వెళ్లడం లేదని కన్నీరు

హైదరాబాద్, మహానాడు:
తన భార్య రోజూ కొడుతుందని పోలీసుల ముందు గోడు భర్త గోడు వెళ్ల బోసుకున్నారు. తన భార్య నుంచి తనకు, తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలంటూ వేడుకున్నాడు. రాజోలుకు చెందిన టెమూజియన్‌కు అమలాపురానికి చెందిన లక్ష్మీ గౌతమితో ఏడేళ్ల క్రితం పెళ్లి జరిగింది. టెమూ జియన్ హైదరాబాద్‌లో మల్లారెడ్డి కాలేజీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. అయితే పెళ్లయినప్పటి నుంచి తనను అకారణంగా హింసిస్తుందని, పలుమార్లు పెద్దవాళ్ల సమక్షంలో మాట్లాడినా ఆమె తీరు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయినప్పటి నుంచి తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తుందని బాధితుడు ఆల్వాల్ పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించాడు. వారు కేసు నమోదు చేయకపోవడంతో ఒంటిపై భార్య చేసిన గాయాలను చూపిస్తూ మీడియాతో తన గోడు చెప్పుకున్నాడు. ఇటీవల తనను చంపేందుకు కత్తితో దాడి చేసినట్లు వివరించాడు. ఈ విషయంపై స్థానిక అల్వాల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. మహిళలకు ఒక చట్టం, పురుషులకు ఒక చట్టం ఉంటుందా అని ప్రశ్నించారు. తాను నిన్నటి నుంచి ఇంటికి వెళ్లలేదని, వెళితే తన భార్య మళ్లీ దాడి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశాడు. పోలీసులు తన భార్యపై కేసు నమోదు చేసి తనకు రక్షణ కల్పించాలని బాధిత భర్త వేడుకున్నాడు.



# డీజీపీకి సిట్ బృందం ప్రాథమిక నివేదిక

- రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు
- 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు గుర్తించిన విచారణ బృందం
- నిన్న అర్ధరాత్రి వరకు ఆయా ప్రాంతాల్లో కొనసాగిన సిట్ పర్యటనలు
- నమోదైన ఎఫ్ఐఆర్‌లను పరిశీలించిన అధికారులు
- సీఈవో, సీఈసీకి నివేదికను పంపనున్న ప్రభుత్వం
- మరికొందరు అధికారులపై కేసులు పెట్టే అవకాశం

అమరావతి, మహానాడు:
రాష్ట్రంలో ఎన్నికల రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై ప్రాథమిక నివేదికను సిట్ బృందం సోమవారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు అందజేసింది. పోలింగ్ రోజు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక విచారణ బృందం గుర్తిం చింది. దమనకాండపై రెండ్రోజుల పాటు సిట్ అధికారులు ఆయా నియోజ కవర్గాల్లో విచారణ చేపట్టారు. అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి స్థానిక పోలీసు లు, నేతలు, వివిధ వర్గాల ప్రజల నుంచి సమాచారం సేకరించారు. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను పరిశీలించారు. ఆదివారం అర్థరాత్రి వరకు ప్రత్యేక విచారణ బృందం దర్యాప్తు కొనసాగింది. ఈ అంశాలన్నింటినీ క్రోడీకరిం చిన సిట్ అధికారులు ప్రాథమిక నివేదికను రూపొందించి డీజీపీకి అందించారు.
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన విషయం తెలిసిందే.

### 150 పేజీలతో నివేదిక

పల్నాడు, తాడిపత్రి, మాచర్ల, నరసరావుపేట, తిరుపతి, చంద్రగిరి హింసాత్మక ఘటనల్లో ప్రతి అంశంపైనా కేసు నమోదు చేసేలా చూడాలని అవసరమైతే కొన్ని అదనపు సెక్షన్లను సైతం జోడిరచాలని ఇప్పటికే డీజీపీ ఆదేశించారు. ఎన్నికల రోజు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించారు. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 ఘటనలు నమోదైనట్లు సిట్ తేల్చింది. హింసాత్మక ఘటనలపై నమోదైన ఎఫ్ఐ ఆర్‌లను సైతం విచారించారు. స్థానికులు, పోలీసులను కూడా విచారించిన సిట్ బృందం, ఎఫ్ఐఆర్‌లలో కొత్త సెక్షన్లు చేర్చే విషయంపై సిఫార్సు చేశారు. కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలా? వద్దా? అనే అంశంపై నిర్ణయం తీసుకున్నారు.

### మరికొందరు అధికారులపై కేసులు పెట్టే అవకాశం

హింసాత్మక ఘటనలు జరుగుతాయని తెలిసీ కొందరు నిర్లక్ష్యం చేశారని సిట్ బృందం పేర్కొంది. స్థానిక నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారు. హింసాత్మక ఘటనలు జరుగు తున్నా పోలీసులు నిర్లక్ష్యం వహించారని తెలిపింది. కాగా హింసత్మక ఘటనలకు సంబంధించి కొందరు అధికారులపై కేసులు పెట్టే అవకాశం ఉంది. కాసేపట్లో సీఈవో, సీఈసీకి సిట్ నివేదికను ప్రభుత్వం పంప నుంది. సిట్ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు తీసుకోనుంది.

# 22 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేత

- రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆసుపత్రుల నిర్ణయం
- బకాయిలు చెల్లించలేదని ట్రస్టు సీఈవోకు లేఖ

అమరావతి, మహానాడు:
ఈ నెల 22వ తేదీ నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు నెట్ వర్క్ ఆసుపత్రులు ప్రకటించాయి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో లక్ష్మీషాకు స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ లేఖ రాసింది. తాము మే 2న సేవలు నిలిపివేస్తామని ప్రకటిస్తే కేవలం రూ.50 కోట్లు మాత్రమే ఈహెచ్ఎస్ కింద ప్రభుత్వం చెల్లింపులు చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ కింద నయాపైసా కూడా చెల్లించలేదని పేర్కొంది. ఆరోగ్యశ్రీ కింద పెండిరగ్‌లో రూ.1,500 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని పలుసార్లు కోరినప్పటికీ ఉపయోగం లేకపోవడం వల్లే నిర్ణయం తీసుకున్నామని వివరిచింది. లేఖ కాపీలను




సీఎస్, ఎన్నికల కమిషన్ సీఈవో, వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రట రీలకు పంపామని వివరించింది.

# కౌంటింగ్‌కు పటిష్ఠమైన బందోబస్తు

- అల్లర్లు జరగకుండా పూర్తిస్థాయిలో చర్యలు
- మరికొందరిపై బైండోవర్ కేసులు నమోదు
- జూన్ 5 వరకు పల్నాడులో 144 సెక్షన్
- పల్నాడు కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ

పల్నాడు జిల్లా నరసరావుపేట:
పల్నాడు జిల్లా కలెక్టర్ లత్కర్ శ్రీకేష్ బాలాజీ సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేకమైన పరిస్థితులలో ఎలక్షన్ కమిషన్ పల్నాడు జిల్లా కలెక్టర్‌గా తనను నియమించిందన్నారు. పల్నాడులో జరిగిన సంఘటనలు దేశంలోనే చర్చనీయాంశమయ్యాయని, ఈ నేపథ్యంలో జూన్ 4న కౌంటింగ్ సజావుగా జరిగేందుకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ తరువాత ఎటువంటి అల్లర్లు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో సజావుగా ఎలక్షన్




జరిగినా కొన్ని ప్రాంతాలలో అల్లర్లు జరగడం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వచ్చిందని, ఇందులో మన అందరి పాత్ర ఉందన్నారు. కౌంటింగ్ సజావుగా జరిగేందుకు మరికొందరిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో పోలింగ్ రోజు 14.85 లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలో జూన్ 5 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.



# జస్టిస్ ఎన్వీ రమణను కలిసిన గొట్టిపాటి లక్ష్మి

నరసరావుపేట, మహానాడు: నరసరావుపేట వచ్చిన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణను దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్‌సాగర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఆయన ఆశీస్సులు అందుకున్నా రు. తెలుగు జాతి గౌరవాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన రమణను కలుసుకోవడం నాకెంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. రమణ వంటి నిబద్ధత, విలు వలు ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 21, మే 2024



## కౌంటింగ్ సజావుగా జరపడమే లక్ష్యం

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- పల్నాడు నూతన ఎస్పీ మల్లికాగార్గ్



నరసరావుపేట, మహానాడు:
పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా మల్లికా గార్గ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 4న కౌంటింగ్ సజావుగా జరగడమే ముందున్న మొదటి లక్ష్యమని వెల్లడిరచారు. దేశానికి లా ఆర్డర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు ఉండేది. ప్రస్తుతం జరిగిన సంఘటనల కారణంగా కొన్ని శాంతి భద్రతలు అదుపు తప్పాయి. శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చి కౌంటింగ్ సజావుగా నిర్వహించడమే లక్ష్యమని తెలిపారు.

రాజకీయ నాయకులు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖలో ఉన్న అధికారులు తప్పుడు చర్యలకు పాల్పడినా సహించేది లేదని తెలిపారు.

## బెంగళూరు రేవ్ పార్టీలో నటి హేమ?

(మొదటిపేజీ తరువాయి..)
హైదరాబాద్‌లోనే హేమ విడుదల చేసిన వీడియో తర్వాత బూటకమని తేలిందని సమాచారం. అది ఆమె బెంగళూరు నుంచే



విడుదల చేయడంతో, పోలీసులు కేసును తప్పుదోవపట్టించారన్న కారణంతో ఆమెపై మరోకేసు పెట్టినట్లు తెలుస్తోంది.

నటుడు శ్రీకాంత్ కూడా తాను అక్కడ లేనని, భార్యతో కలసి హైదరాబాద్‌లోని ఇంట్లోనే ఉన్నానని ఒక వీడియో విడుదల చేశారు. రేవ్ పార్టీ జరిగిన జీ ఆర్ ఫాంహౌస్, హైదరాబాద్‌కు చెందిన గోపాలరెడ్డిది కావడం గమనార్హం. అయితే బెంగళూరు పోలీసులు కేసు వివరాలను మీడియాకు విడుదల చేయలేదు.

### నేను మా ఇంట్లోనే ఉన్నా: శ్రీకాంత్

రేవ్ పార్టీలో ఉన్నారని ప్రచారం జరుగుతున్న నటుడు శ్రీకాంత్ దానిని ఖండించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ "నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నాను. బెంగుళూరు రేవ్ పార్టీకి నేను వెళ్లినట్లు పోలీసులు అరెస్ట్ చేసినట్లు నాలు చాలామంది ఫోను చేస్తూ వున్నారు. వీడియో క్లిప్స్ కూడా చూశాను. కొంతమంది మీడియా మిత్రులు నాకు ఫోన్ చేసి క్లారిటీ తీసుకోవటంతో నాకు సంబంధించిన వార్తలను వారు రాయలేదు. కొన్నింటిలో నేను బెంగుళూరులోని రేవ్ పార్టీకి వెళ్లానని వార్తలు వచ్చాయి. ఆ న్యూస్ చూసి నాతో సహా మా కుటుంబ సభ్యులందరూ నవ్వుకున్నాం," అని చెప్పారు.



## ఘనంగా యంగ్‌టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

- దర్శిలో కేక్ కట్ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:
దర్శిలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద దర్శి జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్, తెలుగుదేశం, జనసే న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూలు దశ నుంచే మంచి అలవాట్లు నేర్పాలి

- ఎంత ఎదిగినా మూలాలు మర్చిపోకూడదు
- జిల్లాలోనే విద్యాహబ్‌గా నరసరావుపేట
- సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ



నరసరావుపేట, మహానాడు:
సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సోమవారం నరసరావుపేటలో పర్యటించారు. కేసానుపల్లి వద్ద ధల్లీ పబ్లిక్ స్కూలులో జ్యోతి ప్రజ్వలన చేసి చేసి వేడుకల్లో పాల్గొన్నారు. నరసరావుపేటకు ధల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో చదువు అనేది చాలా ముఖ్యమని, స్కూల్ దశ అనేది మనకు ఎన్నో విద్యలు నేర్పిస్తుందని వ్యాఖ్యానించారు.

మనకి మంచి విద్య ఉంటే మనతో పాటు మరికొందరు బతుకుతారు... సమాజంలో మనం ఎలా ఉండాలి అనేది విద్యతోనే నేర్చుకుంటాం. స్కూలు దశ నుండే ప్రతి పిల్లాడికి మంచి అలవాట్లు నేర్పించాలి. సమాజంలో ప్రస్తుత అల వాట్లు చాలా వరకు మారాయి. ఇంగ్లీషుతో పాటు మాతృభాష తెలుగును మర్చి పోకూడదు. పల్నాడు ఎంతో చైతన్యం కలిగిన ప్రాంతం. రైతులు కష్టం చేసైనా తమ పిల్లలను మంచి స్కూలులో చదివించాలని కోరుకుంటారు.

మనం జీవితంలో ఎంత ఉన్నత శిఖరాలకు వెళ్లినా మన మూలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకూడదన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలో భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా మారబోతుందని, ప్రపంచంలో కెల్లా మనదేశంలో యువ త ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. నరసరావుపేటకు ధల్లీ పబ్లిక్ స్కూల్ ఒక మణిహారం కాబోతోంది. నరసరావుపేట జిల్లాలోనే విద్యా హబ్‌గా మారిందని ప్రశంసించారు.

## కిర్గిస్థాన్‌లో భారతీయ విద్యార్థులు క్షేమం

- హెల్ప్‌లైన్‌కు భారత రాయబారి హామీ
- సోషల్ మీడియాలో పోస్టులు వాస్తవం కాదని వెల్లడి



న్యూఢిల్లీ, మహానాడు:
కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో వారు బిష్కెక్‌లోని భారత రాయబారి అరుణ్‌కుమార్ చటర్జీని సంప్రదించి వివరాలు సేకరించారు. భారతీయ విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని, ఏద్కెనా అత్య వసర పరిస్థితులకు స్పందించడానికి ఎంబసీ హెల్ప్‌ల్కెన్ పూర్తిగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నాయి. భారతీయ విద్యార్థులందరూ పరీక్షల సన్నద్ధతలో ఉన్నారు. ఇక్కడ జరిగిన ఘటనలో భారతీ య విద్యార్థి ఎవరూ గాయపడి ఆసుపత్రిలో చేరలేదని వివరించారు. సోషల్ మీడియా పోస్టులు వాస్తవం కాదని ధృవీకరించారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై నిరంతరం తనిఖీలు

- సుప్రీం ఆదేశాలమేరకు జిల్లా స్థాయిలో కమిటీ
- 24 గంటల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు
- ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్
- గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
- తాడేపల్లి, కొల్లిపరలో ఇసుక రీచ్‌ల తనిఖీలు

గుంటూరు:
జిల్లాలో నేషనల్ గ్రీన్ ట్రబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా మైనింగ్, రెవెన్యూ, పోలీస్, సంబంధిత శాఖలు అధికా రులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ తుషార్ డూండి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాడేపల్లి, కొల్లిపర మండలాల్లోని ఇసుక రీచ్‌లను తనిఖీ చేశారు. తాడేపల్లి మండలంలోని గుండెమెడ ఇసుకరీచ్, కొల్లిపర మండలంలోని బొమ్మువానిపాలెం 14, 15 ఇసుకరీచ్, మున్నంగిలోని ఇసుక రీచ్‌లను పరిశీలించారు.



### నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలి

ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో రీచ్‌లలో తవ్వకాలు జరగకుండా అనుమతులు పొందిన పరిధిలోనే మాన్యువల్‌గా తవ్వకాలు జరిగేలా మైనింగ్ శాఖ అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ, శాండ్ కమిటీలోని ఇతర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కమిటీలోని శాఖల క్షేత్రస్థాయి అధికారులు 24 గంటలు పర్యవేక్షించేలా రెండు షిఫ్ట్‌లుగా బృందాలను నియమించాలని సూచించారు. అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, మైనింగ్, రవాణాశాఖ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగు తున్నట్లు గుర్తించితే వెంటనే పోలీసు శాఖ అధికారులు కేసులు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

### జిల్లా ఇసుక కమిటీ చైర్మన్‌గా కలెక్టర్

తొలుత కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఇసుక రీచ్‌లలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు అరికట్టేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూండి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌తో సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారని, సంయుక్త కలెక్టర్ వైస్ చైర్మన్‌గా ఉంటారని, సభ్యులుగా జిల్లా ఎస్పీ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, భూగర్భ జలవనరు లశాఖ డిప్యూటీ డైరక్టర్, రివర్ కన్జర్వేటర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గ్రామీణ నీటిసరఫరా ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరుగా ఉంటారన్నారు. కమిటీకి కన్వీనర్‌గా మైన్స్, జియాలజీ శాఖ డిప్యూటీ డైరెక్టర్లుగా ఉంటారని తెలిపారు.

### నిరంతరం తవ్వకాలను పర్యవేక్షించాలి

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ అయినందున కమిటీలోని సభ్యులందరూ ఎన్జీటీ తీర్పు నకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అక్రమంగా ఇసుక తవ్వకాలపై వచ్చే ఫిర్యాదు లపై కమిటీ సభ్యులందరూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నిర్దేశించిన ఫార్మాట్‌లో నివేదిక ఇవ్వాలన్నారు. అదే విధంగా అనుమతించిన ఇసుక రీచ్‌లలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరగకుండా, ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా ప్రతి వారం తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని కోరారు.

జిల్లాలో అనుమతులు పొందిన రీచ్‌ల వద్ద నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించేందుకు కమిటీలోని శాఖలు క్షేత్ర స్థాయిలో అధికారులతో ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

### ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్

అనుమతి పొందిన ఇసుక రీచ్‌లతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, రవాణా, ఇతర శాఖల అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అక్రమం గా ఇసుక త్రవ్వకాలపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసేలేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కంట్రోల్ రూం నెంబరు 0863 2234301, ఈ మెయిల్ ఐడీలో కూడా ఫిర్యాదులను పంపవచ్చన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ కన్వీనర్, మైనింగ్ శాఖ డీడీ చంద్ర శేఖర్, జిల్లా ఎస్ఈబీ సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీదేవి, భూగర్భజలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం, ఎన్విరాన్‌మెంట్ ఇంజ నీరు నారాయణ, జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీం, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మళ్లీ తిహార్ జైలుకు కవిత

- జ్యుడీషియల్ రిమాండ్ పొడిగిస్తూ తీర్పు



న్యూఢిల్లీ, మహానాడు:
ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను మళ్లీ పొడిగించారు. సోమవారంతో కవిత రిమాండ్ ముగియడంతో ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ కేసులో జూన్ 3 వరకు కవిత రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరి బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మద్యం కేసులో కవితను మార్చి 15న హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఢిల్లీకి తరలించారు. అప్పటి నుంచి ఆమె జ్యుడిషియల్ కస్టడీలో కొనసాగుతున్నారు. తీహార్ జైలులో ఉంచారు.

## బాలికల వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు

**- కమ్మ జనసేవా సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు**

గుంటూరు :
బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న కమ్మ బాలికల వసతి గృహప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణకు ఆహ్వానిస్తున్నట్లు కమ్మ జనసేవా సమితి సంఘ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

పదవ తరగతి ఆపై చదువుతున్న పేద, ప్రతిభ కలిగిన విద్యార్థినులు అర్హులని వెల్లడిరచారు. ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తులను వసతిగృహం లేదా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ కమ్మ జనసేవా సమితి డాట్‌కాం వెబ్‌సైట్‌లో పొందవచ్చని సూచించారు. దరఖాస్తులతో పాటు తగు సర్టిఫికెట్లను ఈనెల 27వ తేదీలోపు స్వయంగా వసతి గృహంలో అందజేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి ఈనెల 31వ తేదీ లోపు వసతిగృహంలోని నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌లో అర్హుల్కెన వారి వివరాలు పెడతామని వివరించారు. ఎంపికైన విద్యార్థినులకు జూన్ 1 నుంచి 5వ తేదీ లోపు ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 0863/ 2355471, 2260666 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## గెలుపుపై జగన్ మేకపోతు గాంభీర్యం

- బెట్టింగ్‌లు, నేతలను కాపాడుకోవడానికే...
- కూటమి విజయం ఖాయం..సంబరాలకు సిద్ధం
- చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, మహానాడు:
వరసగా సర్వేలు వైకాపాకు చావుడప్పు కొడుతున్నప్పటికీ బెట్టింగ్‌లు, సొంతపార్టీ నేతలు జారిపోకుండా కాపాడు కోవడం కోసమే ముఖ్యమంత్రి జగన్ మేకపోతు గాంభీర్యం నటిస్తున్నారని చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. చివరకు ఒకప్పటి తన స్నేహి తుడ్కెన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని మళ్లీమళ్లీ చెబుతున్నా రంటేనే ఆ పార్టీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ఎన్నికలు గెలవడమంటే ఐ ప్యాక్ ఆర్టిస్టులు, పేటీఎం బ్యాచ్‌లను పెట్టి సోషల్ మీడియాలో పోస్టింగులతో మసిపూసి మారేడుకాయ చేయడం కాదని వైకాపా నేతలు, ముఖ్యమంత్రి జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు.

కూటమి విజయం ఖాయమైందని, జూన్ 4 ఫలితాల రోజు విజయోత్సవాలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని స్పష్టం చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించి తాను మొదటి నుంచి చెబుతున్న మాటకే కట్టుబడి ఉన్నా మని, పోల్కెన ఓట్లలో కనీసం 80 శాతం సాధిస్తామని పునరుద్ఘాటించారు.

రాష్ట్రవ్యాప్తంగా టాప్-10 ఆధిక్యాలు వచ్చే నియోజవర్గాల్లోనూ ఒకటిగా చిలకలూరిపేట నిలిచి తీరుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, మే 2024



## భారత్‌లో ఎయిర్ టాక్సీ సేవలు

- 2026 నాటికి ప్రారంభమయ్యే అవకాశం
- ముంబై, బెంగళూరులో కూడా ప్రారంభించే యోచన

ఏవియేషన్ స్టార్టప్ జాబీ ప్రపంచంలో మొట్టమొదటి ఎయిర్ టాక్సీని ప్రారంభించబోతోంది. కంపెనీ 2025 నాటికి దుబాయ్‌లో ఫ్లయింగ్ టాక్సీ సర్వీస్‌ను ప్రారంభించనుంది మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్స్, ఆర్చర్ ఏవియేషన్ సంయుక్తంగా దేశంలో ఎయిర్ టాక్సీ సేవలను ప్రారంభిస్తున్నాయి. ఢిల్లీలో ఎయిర్ టాక్సీ సర్వీస్ 2026 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ముంబై, బెంగళూరులో కూడా ప్రారంభించే యోచనలో ఉంది.



# ఎడ్యుకేషన్ అంటే మార్కులు ర్యాంకులే కాదు



- విజ్ఞాన సముపార్జనే ఎడ్యుకేషన్ ముఖ్య ఉద్దేశం
- సుప్రీంకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

**నరసరావుపేట:**
ఎడ్యుకేషన్ అంటే మార్కులు ర్యాంకులే కాదు. విజ్ఞాన సముపార్జనే ఎడ్యుకేషన్ ముఖ్య ఉద్దేశమని సుప్రీంకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు. సోమవారం నరసరావుపేటలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ఎన్వీ రమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సీనియర్ హైకోర్టు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్వీ రమణ ఏమన్నారంటే... నరసరావుపేట లాంటి ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామం. గ్రామీణ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందించాలని, ఈ పాఠశాల ఏర్పాటు చేయడం హర్షనీయం. భావితరాల భవిష్యత్తు అనేది విద్య మీదనే ఆధారపడి ఉంటుంది.

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, అత్యుత్తమ ఉద్యోగాలు సంపాదించి, ఉన్నత స్థాయికి ఎదిగిన మూలాలు మరిచిపోకూడదు. మన సంస్కృతి, భాష, సంప్రదాయాలను గుర్తించుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది విద్యాసంస్థలే. దేశ విదేశాల్లో అత్యున్నత స్థాయిలో స్థిరపడిన స్వదేశం స్వగ్రామం మీద మమకారం మరువరాదు. ప్రపంచంలోనే భారత్ బలమైన శక్తిగా ఎదుగుతోంది. అందులో యువత, విద్యార్థులే కీలకపాత్ర పోషించనున్నారు.

## జూన్ 4 తర్వాత వైసీపీ నేతలంతా
# విదేశాలకు పారిపోవడం పక్కా

- ఎదుటివారిపై తప్పును నెట్టడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య
- ఎన్నికల రోజు ఓటర్లు, టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసి సిగ్గు లేకుండా టీడీపీపై తప్పుడు ఆరోపణలా?
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

**మంగళగిరి,మహానాడు:**
అధికారులను మార్చిన చోటే అల్లర్లు జరిగాయని వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. ప్రశాంతంగా ఉన్న పల్నాడును వైసీపీ నేతలు వల్లకాడు చేశారు. కొంతమంది పోలీసు అధికారులతో వైసీపీ నేతలు కుమ్మక్కై మా కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేసి విధ్వంసం సృష్టించారు. ఇప్పుడు ఏమి లేనట్లు సిగ్గు లేకుండా చంద్రబాబు, తెలుగుదేశం పార్టీపై అబాండాలు మోపుతున్నారు.



ఎవరు ఎవరిపై దాడి చేశారో వీడియోలు లేవా, స్థానిక ప్రజలు చెప్పడం లేదా..! ఐదేళ్ల నుంచి వైసీపీ రౌడీలు, గూండాలు చెలరేగిపోతున్నారు. ఇప్పుడు అధికారం కోల్పోతున్నామన్న అక్కసుతో దాడులతో చెలరేగిపోయారు.

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు. అయినా ప్రజలు వైసీపీని, జగన్నాసురుడిని ఓడించాలనే కసితో అర్ధరాత్రి వరకు క్యూలో వేచి ఓటు వేశారు. ఓటమిని గ్రహించిన వైసీపీ నేతలు సాకులు చెప్పుకుంటూ ప్రతిపక్షాలు, పోలీసు అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

ఎల్లకాలం అబద్దాలు, తప్పుడు ఆరోపణలతో ప్రజలను మోసం చేయలేరు అనే సంగతిని గ్రహించి ఇకనైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. ఇక వైసీపీకి ఓటమి తథ్యమని వైసీపీ నేతలు తెలుసుకున్నారు. అందుకే ఒక్కొక్కరు ఒకో దేశానికి పారిపోతున్నారు. జూన్ 4 తర్వాత మిగిలిన వైసీపీ నేతలు కూడా రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయం.

# ఇంతచేసినా.. వైసీపీకి ఇంకా ఓటేశారంటూరా?

**ప్రమాదకరమైన విధానాలు ఇవ్వన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూసిన తర్వాత కూడా ఎవ్వరైనా వైసీపీకి ఓట్లు వేసి ఉంటారా వేసి ఉండరు..**

### ఇసుక పాలసీ -
బాబు అనుకూల వర్గాలు ఇసుక దందా నడిచింది అని విమర్శలు చేశారు అది అరికట్టాలి అని అనుకోవడం తప్పుకాదు అయితే మళ్లీ అదే పని చేయటం ఎంతవరకు సమంజసం? నెలల పాటు ఇసుక రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల పని లేకుండా చేసి వారి కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసం? ఆ తర్వాత అయినా జనానికి అందుబాటులో ఇసుక దొరికిందా అంటే గతం కన్నా ట్రిపుల్ ధర. ఇసుక దందా కూడా ఆగలేదు. జగన్ మళ్లీ వచ్చి ఇదే విధానం కొనసాగితే పేద మధ్యతరగతి వర్గాలు సొంత ఇల్లు నిర్మించుకోవాలి అంటే సాధ్యం అవుతుందా?

### మద్యం పాలసీ -
బాబు అనుకూల వర్గాలు టెండర్లు దక్కించుకుంటున్నారు అని మొత్తం మనకే కావాలి అని ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేసింది. నాసిరకం మద్యం ఎక్కువ ధరకు అమ్మడం పెద్ద తప్పు. ధనిక మధ్యతరగతి మంచి బ్రాండ్లు తాగుతారు కాయకష్టం చేసుకుని జీవించే దినసరి కూలీ కార్మికులు పేదలు ఉన్నవాటిలో తక్కువ ధర ఉన్న నాసిరకం మద్యం ఇంకో ఐదేళ్ళు తాగితే వారి ఆరోగ్యం సంగతి ఏంటి?

### రివర్స్ టెండరింగ్ -
బాబు అనుకూల వర్గాల చేతుల్లో ఉన్న నిర్మాణ రంగం పనులు తమ చేతుల్లోకి తీసుకోవడమే ఈ విధానం. వారు తిన్నారు మేం తినాలి అని తీసుకున్నారు సరే..! కొనసాగించింది ఏది? పట్టుమని పది ప్రాజెక్టులు కట్టలేదే? ఇదేనా రైతులకు దక్కే భరోసా? మళ్ళీ వస్తే పెండింగ్ జల ప్రాజెక్టులు పూర్తి అవుతాయి అని నమ్మకం ఉందా?

### మితిమీరిన సంక్షేమం -
పథకాలు ఎప్పటికీ జీవితాలు మార్చవు సత్ఫలితాలు ఇవ్వవు అనడానికి అమ్మ ఒడి రైతు భరోసా ఉదాహరణలు. అమ్మ ఒడి వలన బడుల ఆధునీకరణ వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పెరగలేదు రైతు భరోసా వలన సాగు విస్తీర్ణం పెరగలేదు. సంపద పెంచే విధానాలు అమలు చేయకుండా కేవలం డబ్బులు పంచడం వలన ఆర్థిక స్థితి మెరుగుపరిదా అంటే అదీ లేదు. మిగిలింది అప్పులు మళ్లీ వస్తే పెరిగేది అప్పులే కానీ జనం ఆదాయం కాదు.

### ఫీజు రీయింబర్స్మెంట్-
ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పుడు కొత్త కాదు కొంతమంది విద్యార్థులకు జగన్ పూర్తి ఫీజు రెయిన్ఫోర్స్మెంట్ ఇవ్వడం అభినందనీయమే అయితే ఆ నిధులు తల్లుల అకౌంట్లో వేయడమే పెద్ద ప్రమాదం తిరిగి రాబట్టుకోవడం విద్యాసంస్థలకు పెద్ద సవాల్ అయింది చాలా విద్యాసంస్థలు మనుగడ కోల్పోయాయి. జగన్ మళ్ళీ వస్తే



చాలా వరకు విద్యాసంస్థలు మూతపడతాయి. ఇక యూనివర్సిటీలలో రాజకీయ ప్రమేయం ప్రమాదకరం యూనివర్సిటీలు అస్తిత్వం కోల్పోయాయి.

### ఆంగ్ల మాధ్యమం:
ఆంగ్ల మాధ్యమం బాబు హయాంలో కూడా అమలు చేశారు దశలవారీగా అమలు చేయాల్సిన విధానాన్ని ఒకే దశలో ప్రవేశ పెట్టడం సిబిఎస్ఈ ఐబీ అంటూ మార్చి మార్చి అమలు అది కూడా ఆంగ్లమాధ్యంలో చదవని ఉపాధ్యాయులతో విద్యాబోధన పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు అటు ఇటు కాకుండా పోతారు.

### బడుల విలీనం:
కేంద్రం నూతన జాతీయ విద్యా విధానంలో చెప్పింది సబ్జెక్టుకు ఒక టీచర్ ఉండాలి అని కానీ రాష్ట్రం ఆచరించింది బడుల విలీనం పల్లెలో ప్రాథమిక స్థాయిలో ఉన్న బడులను పక్క ఊర్లో విలీనం చేయడం వలన డ్రాపౌట్లు పెరుగుతారు పెరిగారు.

### భూముల పంపిణీ:
పేదలకు భూములు పంపిణీ చేయడం మంచి నిర్ణయం. అయితే పాలన ఆరంభంలోనే రీ సర్వే చేసి ఆక్రమిత భూములను ప్రభుత్వ పరం చేసుకొని పేదలకు పంచి ఉంటే రీ సర్వే సత్ఫలితాలు ఇచ్చేవి. చాలాచోట్ల కొండ ప్రాంతాలు మునక ప్రాంతాలలో స్థలాలు ఇవ్వడం ఆక్షేపణీయం.

### అసైన్డ్ చట్టం సవరణ-
పేదలకు ఇచ్చే భూములు/ స్థలాలు అనుభవించాలి కానీ అమ్ముకునే వెసులుబాటు ఉండకూడదు అని అసైన్డ్ చట్టం చేశారు. జగన్ వచ్చాక దాన్ని సవరించారు దీనివలన ప్రధాన ప్రతికూలత తాత్కాలిక అవసరాలు పేదలకు వచ్చినప్పుడు వాటిని అమ్ముకుంటే జీవనోపాధి / నివాసం కోల్పోతారు. జగన్ మళ్ళీ వస్తే వారికి ఇచ్చిన భూములు పదో పరకో ఇచ్చి వాటిని స్థానిక నాయకులు హస్తగతం చేసుకుంటారు.

### పంచాయతీలు నిర్వీర్యం:
పార్లమెంట్ ద్వారా చట్టబద్ధమైన వ్యవస్థ పంచాయితీలు వాటిని నిర్వీర్యం చేస్తూ వాటికి వచ్చిన నిధులను మళ్లిస్తూ గ్రామాలు అభివృద్ధి లేకుండా చేయడానికి మూల కారణం సచివాలయ వ్యవస్థ. గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే ముందుగా సచివాలయ వ్యవస్థ రద్దు చేయాలి.

### మూడు రాజధానులు:
పరిపాలన కేంద్రీకరణ జరగాలి అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలి అలా కాకుండా మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య చిచ్చు రాజేయడం క్షమించరాని నేరం. ఆనాడు తండ్రి రాజకీయ స్వార్థం తో రెండు రాష్ట్రాల విభజనకు దారి తీశారు నేడు తనయుడికి మద్దతు ఇస్తే మూడు రాష్ట్రాలకు బీజం వేశారు మళ్ళీ అవకాశం ఇస్తే మూడు ప్రాంతాల ప్రజలు ప్రాంతీయ చిచ్చు తో కొట్టుకోవాలి

### కక్షసాధింపు:
ఆడం స్మిత్ చెప్పినట్లు జాతి (కమ్మ) సంపదను జాతీయ (రాష్ట్ర) సంపదగా మార్చుకోవాలి కానీ ధ్వంసం చేయకూడదు. దురదృష్టవశాత్తు ప్రజా వేదిక కూల్చివేతతో పాలన మొదలైంది. ఆరంభం నుంచి బాబుపై కక్ష సాధించేలక్ష్యంగా బాబు అనుకూల వర్గాల ఆర్థిక మూలాల దెబ్బతీసే లక్ష్యంగా విధానాలు అవలంబించారు ఈ ప్రక్రియలో నష్టపోయింది రాష్ట్రం. బాబు కన్నా మిన్నగా పరిపాలన చేస్తావని నమ్మారు కానీ బాబుపై కక్ష సాధింపు తీర్చుకోడానికి మాత్రం కాదు

దీర్ఘకాలంలో జనానికి విపరీత నష్టం కలిగించే ఈ విధ్వంసకర ప్రమాదకరమైన విధానాలు మారాలి అంటే బాబుమళ్ళీరావాలి జనమే తమను తాము రక్షించుకోవాలి.

**- హర్షవర్ధన్‌రెడ్డి**



# ఇదీ స్ట్రాంగ్‌రూమే..నట!

- పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు ఇక్కడే భద్రపరుస్తారట
- భద్రతపై రాజకీయ పార్టీల సందేహాలు

**బాపట్ల:**
కనిపిస్తున్న ఈ 'చిత్రం' చూశారా? ఇదేదో పాడుపడ్డ ఇల్లనుకుంటున్నారా? అలా అనుకుంటే కచ్చితంగా పప్పులో కాసినట్లే. ఎందుకంటే ఇది ఇదీ స్ట్రాంగ్‌రూమే నట! టార్పాలిన్ కప్పి ఉంచిన గదిలో పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు ,టార్పాలిన్ కప్పి ఉంచిన కార్యాలయ గది బాపట్ల శాసనసభ నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ పెట్టెలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్.

బాపట్ల తహసీల్దారు కార్యాలయంలోని ఈ గదిని గతంలో వీఆర్వోలు ఉపయోగించుకునేవారు. వర్షాలు పడే సమయంలో పైకప్పు నుంచి నీరుకారుతుండటంతో కొంతకాలంగా సిబ్బంది ఎవరూ దీనిలో ఉండట్లేదు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ఆనుకుని ఉన్న ఈ గదిలోనే ప్రస్తుతం పోస్టల్ బ్యాలట్ బాక్సులు ఉంచడంతో వాటి భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి గదిలో పోస్టల్ బ్యాలట్ బాక్సులను ఉంచడంపై రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కీలకమైన పోస్టల్ బ్యాలెట్ పెట్టెల భద్రత ఇంత బలహీనంగా ఉంటే ఎలా? అని అటు ఉద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారట.

## ఓటు వేసిన భారత క్రికెటర్ అజింక్య రహానే

**ముంబై,మహానాడు:**
భారత క్రికెటర్ అజింక్య రహానే, అతని భార్య ముంబైలో 2024 లోక్‌సభ ఎన్నికల 5వ దశ సందర్భంగా సోమవారం ఓటు వేశారు. రహానే తన భార్యతో కలిసి ముంబైలో ఓటు వేసిన తర్వాత వారి సిరా వేళ్లను చూపుతూ ఉన్న చిత్రాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. "మేం మా డ్యూటీ నిర్వర్తించాము.. మరి మీరు?" అని రాసి ఆ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.



## బ్లూ రెసిడెన్సీ వీసాలు జారీ

- యూఏఈ నిర్ణయం
- దేశంలో పదేళ్లు ఉండేందుకు వీలు

**యూఏఈ :** పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే వ్యక్తులకు 'బ్లూ రెసిడెన్సీ' పేరిట వీసాలు జారీ చేయాలని యూఏఈ ప్రభుత్వం నిర్ణయించింది.



తమ దేశంలో పదేళ్లు ఉండేందుకు వీలుగా వీటిని ఇవ్వనుంది. మెరైన్ లైఫ్, పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు వీటికి అర్హులు. ఈ వీసాల కోసం ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్ వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాలని సూచించింది.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**- భారీగా వాహనాల సీజ్**

**విజయవాడ:** విజయవాడలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. గుణదల, మాచవరం, సత్యనారాయణపురం , వన్




టౌన్, ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు... రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధించారు, అలాగే ఎటువంటి రికార్డులు లేని వాహనాలు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 21, మే 2024

### ఇరాన్ అధ్యక్షుడి మృతి ..
# సంతాపదినం ప్రకటించిన భారత్



హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఈ నెల 21న సంతాపదినం పాటించనున్నట్లు ప్రకటించింది. రైసీ గౌరవార్థం ఆ రోజున దేశవ్యాప్తంగా జాతీయ జెండాను అవనతం చేయడంతో పాటు అధికారిక వేడుకలకు దూరంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. 1989లో ఇరాన్ తొలి సుప్రీంలీడర్ అయతొల్లా రుహొల్లా ఖొమేనీ మరణించిన సమయంలో భారత్ 3 రోజులు సంతాప దినాలు పాటించింది.

# జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే కసితో ఓటేసిన ప్రజలు

**ట్రైన్లు మిస్ అవుతాయని తెలిసినా ఒక రోజు సెలవు పెట్టుకొని మరి ఓటు హక్కు వినియోగించుకున్న పొరుగుర్ల నుంచి జనం**

**పోస్ట్ పోల్ అంచనాలన్నీ కూటమికే అనుకూలం**

**150 స్థానాలలో కూటమికి విజయావకాశాలు**

**కూటమికి 55 శాతానికి పైగా ఓట్లు పోలయ్యే ఛాన్స్**

**నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు**

జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే కసితోనే ఎంత ఆలస్యమైనా ప్రజలు గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడి ఓట్లు వేశారని నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఎవరి మీద నైనా కక్ష ఉంటే వారిపై ఎక్కువ దృష్టి పెడతామా?, కృతజ్ఞతా భావం ఉన్న వారిపై ఎక్కువ దృష్టి పెడతామా? అన్నది ఒక మనిషిగా ఆలోచిస్తే, ఎవరైన కక్ష ఉన్న వారిపై ఎక్కువ దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. కృతజ్ఞతా భావం ఉన్న వారిని కలిసినప్పుడు మాత్రమే ధన్యవాదాలు చెప్పడం జరుగుతుందని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి పై నున్న కక్షతోనే ప్రజలు కసిగా ఇతర ప్రాంతాల నుంచి కూడా తరలివవచ్చి ఓటు వేశారని తెలిపారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారికి అభిమానం ఉంటే వచ్చి ఓటు వేయరని గుర్తు చేశారు. సోమవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా ఓటు వేయడానికి ఒక్కొక్కరికి 10 సెకండ్ల కంటే ఎక్కువగానే సమయం తీసుకోవడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కేటాయించిన పోలింగ్ సమయం సరిపోకపోవడంతో, ఓటర్లు అర్ధరాత్రి వరకు క్యూ లైన్లలో వేచి ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

విపరీతమైన ఉక్క పోత ఉన్నప్పటికీ, క్యూలైన్లలో గంటల తరబడి నిలబడి ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా, జగన్మోహన్ రెడ్డి పై ఎంత కసితో ఉన్నారో అర్థమవుతుందన్నారు . ట్రైన్ మిస్ అవుతుందని తెలిసినా, ఒక రోజు సెలవు పెట్టుకొని మరి ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో క్యూలైన్లలో ఓటర్లు నిలబడ్డారన్నారు.

**పోస్ట్ పోల్ అంచనాల ప్రకారం 150 స్థానాల్లో విజయం సాధించనున్న కూటమి**

ప్రీ పోల్ అంచనాలు ఎక్కువగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా, జగన్మోహన్ రెడ్డికి కొంతమేరకు సానుకూలంగా వెలువడినప్పటికీ, పోస్ట్ పోల్ అంచనాల శాంపిల్స్ పరిశీలిస్తే, 150 స్థానాలలో కూటమి విజయం సాధించిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి కి వచ్చినట్లుగానే ఈసారి కూటమికి బ్రహ్మాండమైన మెజారిటీ లభించే అవకాశం ఉందన్నారు.

జగన్మోహన్ రెడ్డి ఉడత ఊపులకు భయపడాల్సిన అవసరం లేదని, ఐ ప్యాక్ సిబ్బంది కూడా వైకాపాకు 60 స్థానాలే వస్తాయని చెప్పారన్నారు. కౌంటింగ్ సజావుగా కొనసాగేలా కూటమి నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. ఎందుకంటే ఓడిపోబోతున్నామని తెలిసి వైకాపా నేతలు అల్లర్లు చేయాలని చూస్తారన్నారు.

చంద్రబాబు నాయుడు పేరిట జూన్ 9వ తేదీన ముహూర్తం మంచిగా ఉంటే, అదే రోజు ఆయన అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు జన్మ నక్షత్రం ఆధారంగా ఎప్పుడు మంచి రోజు ఉంటే అప్పుడే అమరావతిలో ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. వైజాగ్ పిచ్చి ఆసుపత్రిలో ఎవరైనా ప్రమాణ స్వీకారం చేస్తారేమో నాకు తెలియదని ఎద్దేవా చేశారు.

**పెరిగిన ఓటింగ్ శాతం**

గత ఎన్నికలతో పోలిస్తే, ఈ నెల 13వ తేదీన జరిగిన పోలింగ్ సందర్భంగా ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 86.3% ఓటింగ్ నమోదయిందని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కాదని, రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ శాతం పెరిగిందన్నారు. పెరిగిన ఓటింగ్ శాతం కూటమి అభ్యర్థుల విజయానికి దోహదపడుతుందని చెప్పారు. ఎన్నికలకు ముందు 125 స్థానాలలో కూటమి విజయం సాధిస్తుందని చెప్పడం జరిగిందన్న రఘురామకృష్ణంరాజు, పోలింగ్ అనంతరం కూటమి 160 స్థానాలను గెలిచిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు.

ఎవరికి ఎన్ని ఓట్లు, ఎన్ని సీట్లు వచ్చాయన్న దానిపై ఒక అధికారి హేతుబద్ధమైన అంచనాను వేశారని తెలిపారు. ఆ అధికారి పేరు చెప్పనని, చెప్పినా ఈ పది రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేయగలిగింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో మొత్తం మూడు కోట్ల 33 లక్షల 45 వేల చిల్లర ఓట్లు పోలయ్యాయని రఘురామకృష్ణంరాజు తెలిపారు. ఇందులో పురుషులు కోటి 64 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళలు కోటి 69 లక్షల మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు.

ఇందులో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి



పొందిన మహిళలు 60 లక్షల మంది ఉండగా, వారంతా తమకే ఓటు వేశారని వైకాపా నాయకులు భావిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన 60 లక్షల మంది మహిళలలో 50 లక్షల మంది వైకాపా అభ్యర్థులకే ఓటు వేశారని అనుకుందాం... మిగిలిన 10 లక్షల మంది కూటమికి ఓటు వేశారని ఒక అంచనాకు వస్తే, కోటి 69 లక్షల మందిలో 60 లక్షల మందిని మినహాయిస్తే ఇంకా మిగిలిన కోటీ 9 లక్షల మంది మహిళలలో ఎక్కువమంది కూటమికే ఓటు వేశారన్నారు.

**కూటమి వైపే మహిళా ఓటర్లు**

అధిక శాతం మహిళా ఓటర్లు కూటమి వైపే అధిక శాతం మొగ్గు చూపారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. దానికి హేతుబద్ధమైన కారణం లేకపోలేదని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు వైకాపాకు ఓటు వేసినప్పుడు, లబ్ధి పొందని మహిళలు సహజంగానే వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోటి తొమ్మిది లక్షల మంది మహిళలలో కూటమికి 79 లక్షల మంది మహిళలు ఓటు వేయగా , వైకాపాకు 30 లక్షల మంది వేశారన్నారు.

ఈ లెక్కల ప్రకారం కోటి 69 లక్షల మందిలో వైకాపాకు 80 లక్షల మంది ఓటు వేయగా, కూటమికి 89 లక్షల మంది ఓటు వేసినట్లు స్పష్టమవుతోందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఇక పురుషుల విషయానికి వస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు 50 లక్షల మంది ఉంటే అందులో 25 లక్షల మంది వైకాపాకు, మరో 25 లక్షల మంది కూటమికి ఓటు వేశారనుకుంటే, ఏ సంక్షేమ పథకం పొందని కోటి 14 లక్షల మందిలో వైకాపాకు 44 లక్షల మంది, కూటమికి 70 లక్షల మంది ఓటు వేసే అవకాశం ఉందని తెలిపారు.

కూటమికి చాలా తక్కువగా ఓట్లు పోల్ అయినట్టు అంచనాలను వేసుకుంటే, వైకాపాకు ఓవరాల్ గా ఒక కోటి 49 లక్షల ఓట్లు పోల్ అయితే , కూటమికి కోటి 84 లక్షల ఓట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ లెక్కన వైకాపాకు, కూటమికి మధ్య 35 లక్షల ఓట్ల వ్యత్యాసం ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో 31 లక్షల ఓట్ల వ్యత్యాసం ఉంటే జగన్మోహన్ రెడ్డికి 151 స్థానాలు వచ్చినప్పుడు, ఈసారి కూటమికి కూడా 151 స్థానాలకు పైగానే వచ్చే అవకాశం లేకపోలేదన్నారు .

**గతంలో కంటే రెట్టింపు సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్న ఉద్యోగులు**

గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రభుత్వ ఉద్యోగులు రెట్టింపు సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొన్నారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులలో తక్కువలో తక్కువగా నూటికి 80 నుంచి 75 శాతం మంది కూటమికి ఓటు వేశారు. వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కూటమి వైపే మొగ్గు చూపే అవకాశాలే అధికంగా ఉంటాయి. ఇక పోలింగ్ రోజు నాడే బయట ఊర్ల నుంచి ఓటు వేయడానికి వచ్చిన వారు కచ్చితంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉంది.

బయట ఊర్లవారిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉండే అవకాశం లేదు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మూడు నెలలకు ఒకసారి వేలిముద్ర వేస్తే సరిపోతుందని నిబంధనలు ఉన్నప్పటికీ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి నెల వేలిముద్రవేయాల్సిందేనని షరతులు విధించడం జరిగిందన్నారు. దీనితో, బయటి ఊర్ల నుంచి వచ్చిన వారిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులు ఉండే అవకాశమే లేకుండా పోయింది. పురుషులలో నూటికి 70 శాతం మంది మద్యం సేవించే అలవాటు ఉన్నవారే ఉంటారు.

వారిలో జగన్మోహన్ రెడ్డి వీరాభిమానులు తప్ప, ప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకమైన, నాణ్యత లేని మద్యం కారణంగా అనారోగ్యం పాలై, ఆర్థిక దోపిడీకి గురైన వారంతా వైకాపాకు ఓటు వేసే అవకాశం లేదు. కూటమికి అది ఒక అదనపు పర్సంటేజ్ ఓటు బ్యాంక్. మహిళలకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన దానికన్నా అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ఎక్కువ చేస్తానని చెప్పారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు.

**ధోని సిక్సర్ కంటే బలంగా ప్రజల్లోకి వెళ్లిన చంద్రబాబు నాయుడు ప్రకటించిన సిక్స్ గ్యారెంటీలు**

ప్రస్తుతం క్రికెట్ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో క్రికెట్ భాషలో చెప్పాలంటే ధోని కొట్టే సిక్సర్ల కంటే బలంగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్ళాయని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి నెలకు 1500 రూపాయల ఆర్థిక సహాయం మహిళల హృదయానికి హత్తుకున్నాయనేది వాస్తవమని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు.

వృద్ధులను కూడా జగన్మోహన్ రెడ్డి తమ లబ్ధిదారుల జాబితాలో లెక్క కట్టుకున్నారు. వృద్ధులకు జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల తర్వాత 250 రూపాయలు అదనంగా పింఛన్ ఇస్తానని చెబితే, నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే గత మూడు నెలల పెండింగ్ పింఛన్ మొత్తాన్ని చెల్లించడం కాకుండా, ప్రతీ నెల నాలుగు వేల రూపాయలు అందజేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఏ తోడు లేని వృద్ధులకు అన్నగా, కుటుంబ పెద్దగా ఆదుకుంటానని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీతో వృద్ధులలో కూడా 70 శాతం మంది కూటమి వైపే మొగ్గు చూపారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలు దారుణంగా వంచింపబడ్డారు. అమ్మ ఒడి ద్వారా ఇద్దరు పిల్లలు ఉన్నా ఇద్దరికీ ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి కేవలం ఒక్కరికి మాత్రమే అది కూడా రెండు వేల రూపాయల కోత విధించి, ఒక ఏడాది ఎగవేసి ఇచ్చారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లికి వందనం పేరిట ఇద్దరు పిల్లలు ఉన్న ముగ్గురు పిల్లలు ఉన్న అందరికీ ఏడాదికి 15 వేల రూపాయలు ఎటువంటి కోతలు లేకుండా ఆర్థిక సహాయం చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందన్నారు.

**గతంలో జగన్ మాయమాటలు విని మోసపోయిన జనం**

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూర్చారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అయినా జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాయ మాటలను విని ప్రజలు మోసపోయారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఓటమికి, జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాయ మాటలను ప్రజలు విశ్వసించడమే కారణమన్నారు. ఇప్పుడు అదే ప్రజలు జగన్మోహన్ రెడ్డిని అసహ్యించుకుంటున్నారని, ఇది కూటమికి అన్ని విధాలుగా కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అద్భుతమైన ప్రణాళికతో సంక్షేమాన్ని చేపడుతూనే అభివృద్ధిని కొనసాగిస్తారన్నారు. అభివృద్ధిలో అందరికంటే ముందే చంద్రబాబు నాయుడు ఉంటారని భారతీయులందరికీ, ప్రత్యేకించి ఆంధ్రులకు తెలుసునని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వాళ్లతోను, వీళ్ళ తోనూ మాట్లాడి పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తారనడంలో ఎవరికి ఎటువంటి సందేహం లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే వారి ఓట్లు కూటమికి అదనంగా ప్లస్ కానున్నాయని తెలిపారు.

**బిల్లుల క్లియరెన్స్ కోసమే మళ్లీ అధికారంలోకి వస్తామని డ్రామాలు**

జగన్మోహన్ రెడ్డి ఓడిపోతున్నానని తెలిసినప్పటికీ, మళ్లీ అధికారంలోకి వస్తామని ఎందుకు చెబుతున్నారని ఆరా తీయగా అసలు విషయం తెలిసిందని రఘురామకృష్ణంరాజు వెల్లడించారు. పెండింగ్ లోని 14 వేల కోట్ల రూపాయల బిల్లుల క్లియరెన్స్ కోసమే మళ్లీ అధికారంలోకి వస్తున్నామని జగన్మోహన్ రెడ్డి బీరాలు పలుకుతున్నారన్నారు.

జగన్మోహన్ రెడ్డి కున్న తెలివితేటల కోణంలోనే ఆలోచిస్తే ఈ విషయం తేటతెల్లమయిందని చెప్పారు. జనవరి నుంచి మొదలుకొని బటన్ నొక్కినా లబ్ధిదారులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఎన్నికల ముందు 25 శాతం చొప్పున కమిషన్

తీసుకొని విడుదల చేయాలని భావించారని, కానీ బిల్లుల విడుదలకు న్యాయస్థానం, ఎన్నికల సంఘం 'నో' చెప్పడంతో వారి ప్లాన్ బెడిసి కొట్టిందన్నారు. ఎన్నికల అనంతరం వెంటనే క్లియరెన్స్ ఇవ్వగా ప్రభుత్వం 1200 కోట్ల రూపాయల మాత్రమే విడుదల చేసిందని గుర్తు చేశారు. మరోసారి 1500 కోట్ల రూపాయలు విడుదల చేశారన్న ఆయన, ఇప్పుడు మరో రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారని చెప్పారు.

చచ్చిన వాడి పెళ్ళికి వచ్చిందే కట్నం అన్నట్లు 2000 కోట్ల రూపాయలలో 25% కమిషన్ చొప్పున 250 కోట్ల రూపాయలు నొక్కి వేయడానికి పథక రచన చేశారన్నారు. న్యాయస్థానం, ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిన బిల్లులను మాత్రమే అధికారులువిడుదల చేయాలని, అలా కాదని అదనంగా బిల్లులు విడుదల చేస్తే అధికారుల జీతాలలో నుంచి క్రమశిక్షణ చర్య కింద ఆ మొత్తాన్ని రికవరీ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మీ జీతాలు తక్కువేనని తెలుసు... అయినా నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఐఏఎస్ అధికారులు తప్పుడు పనులు చేయవద్దని సూచించారు. పైన వారి మాటలు విని మీ కెరీర్ ను నాశనం చేసుకోవద్దని కోరారు. తక్షణమే రెండు వేల కోట్ల రూపాయల బిల్లుల విడుదలను నిలిపివేయాలన్నారు. ఇప్పటికే హడావుడిగా ఫైల్ క్లియరెన్స్ చేయడానికి అధికారులను చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

కూటమి అత్యధిక మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని చెప్పారు. గతంలో పదివేల మెజారిటీ వస్తుందనుకున్నచోట ప్రస్తుతం 15 నుంచి 20 వేల మెజారిటీ వచ్చే అవకాశం ఉందన్న రఘురామకృష్ణంరాజు, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు.

# మైనారిటీలకు వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడలేదు!

**ఎవరినీ 'ప్రత్యేక పౌరులు'గా అంగీకరించేది లేదు: మోదీ**

**భువనేశ్వర్, మే 20:** తాను మైనారిటీలకు వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ కూడా మైనారిటీలకు వ్యతిరేకంగా ఇప్పుడు, ఎప్పుడూ పనిచేయదని ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పుకొచ్చారు.

అయితే ఏ ఒక్కరినీ 'ప్రత్యేక పౌరులు'గా అంగీకరించేందుకు తాను సిద్ధంగా లేనని, అందరినీ సమానంగా చూస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్, నెహ్రూ సహా భారత రాజ్యాంగ నిర్మాతలు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూదని నిర్ణయించారని మోదీ అన్నారు. అయితే నేడు కాంగ్రెస్ సహా విపక్షాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా యని, దాన్ని ప్రజలకు చెప్పడం తన బాధ్యత అని పేర్కొన్నారు.

**దక్షిణాదిన అతిపెద్ద పార్టీగా..**

లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాదిన బీజేపీ అతిపెద్దపార్టీగా అవతరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

జూన్ 4న వెల్లడి కానున్న ఫలితాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 400 సీట్లకు పైగా వస్తాయని



మరోసారి చెప్పారు. ఎన్నికల ఫలితాలపై స్టాక్ మార్కెట్‌లో నెలకొన్న భయాందోళనపై మోదీ స్పందించారు. జూన్ 4న భారత స్టాక్ మార్కెట్లు గత రికార్డులన్నింటినీ బద్దలు కొడతాయన్నారు. ఆ వారమంతా స్టాక్ మార్కెట్ ప్రోగ్రామర్లు పనితో అలసి పోతారని చెప్పారు.

**వీలు చిక్కినప్పుడల్లా విద్వేషం!**

మోదీ వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. సీపీఐ నేత డీ రాజా స్పందిస్తూ 'మహిళల మెడలో మంగళసూత్రాల గురించి, ఎక్కువ మంది పిల్లలను కనేవారంటూ.. ఎవరు మాట్లాడారు?' అని ప్రశ్నించారు.

అబద్ధాలు చెప్పడం మోదీకి అలవాటు అని టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ విమర్శించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ మంగళవారం 21, మే 2024



## ఎన్టీఆర్ దేవర.. బర్త్‌డే స్పెషల్ సాంగ్

మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. ప్రపంచస్థాయిలో బజ్ క్రియేట్ చేస్తున్న సినిమా ఇది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో మెప్పించనున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతోంది దేవర. ఫస్ట్ పార్టు షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంలో చిత్రాన్ని అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'దేవర' చిత్రం నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఫియర్ సాంగ్' అంటూ రిలీజైన ఈ పాటను సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి రాశారు. పాటలో లైన్స్ ఎన్టీఆర్ పోషించిన పవర్‌ఫుల్ పాత్రలోని గర్జనను తెలియజేస్తున్నాయి. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యం వహించటమే కాకుండా పాటను అద్భుతంగా పాడారు. దేవర-లార్డ్ ఆఫ్ ఫియర్‌గా పాట నెక్ట్స్ లెవల్ ఎలివేషన్ ఇస్తోంది. అలాగే పాటలోని ఎన్టీఆర్ గ్లింప్స్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు మంచి కిక్‌ను ఇస్తున్నాయి.

### ఎన్టీఆర్..నీల్

ప్రపంచ వ్యాప్తంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడో వచ్చేసింది. దీనిపై ఫ్యాన్స్ సహా అందరిలోనూ భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది.




## 'భారతీయుడు 2'... ముంబై స్టార్ స్పోర్ట్స్‌లో ప్రమోషన్స్

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు ' భారతీయుడు 2' రూపొందుతోన్న సంగతి తెలిసిందే. భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు 2ను విజువల్ వండర్‌గా ఆవిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్ హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వటానికి రెడీ అయ్యారు. ఈ సినిమా శరవేగంగా రూపొందుతోంది. జూలై సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. లేటెస్ట్‌గా ముంబైలోని స్టార్ స్పోర్ట్స్ ఛానల్ లో 'భారతీయుడు 2' ప్రమోషన్స్ ను వినూత్నంగా ప్రారంభించటం విశేషం. అలాగే జూన్ 1న చెన్నైలో ఈ మూవీ ఆడియో వేడుకల ప్రముఖుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. మన దేశాన్ని అవినీతి క్యాన్సర్‌లా పట్టి పీడిస్తోంది. దీన్ని రూపుమాపటానికి సేనాపతి ఈ సీక్వెల్‌లో ఏం చేశారనేది అందరిలో ఆసక్తిని పెంచుతోంది.

## ఛాలెంజింగ్ క్యారెక్టర్స్‌లో మెప్పించాలని ఉంది

**- దేవయాని శర్మ**



సైతాన్, సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లతో తెలుగు ప్రేక్షకుల అభిమానం పొందిన యంగ్ హీరోయిన్ దేవయాని శర్మ. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ లతో ఆమె నటిగా మంచి గుర్తింపు పొందింది. దర్శకుడు మహీ వి రాఘవ్ రూపొందించిన సూపర్ హిట్ వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్ 2 సిరీస్ దేవయాని శర్మకు ఫేమ్ తీసుకొచ్చింది. ఇలాగే ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ లో నటిస్తూ ప్రేక్షకాభిమానం పొందాలని కోరుకుంటున్నట్లు చెబుతోంది దేవయాని శర్మ. దేవయాని శర్మ స్పందిస్తూ - నటిగా నా ప్రతిభను గుర్తించి సైతాన్, సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లలో మంచి రోల్స్ ఇచ్చిన దర్శకుడు మహీ వి రాఘవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సిరీస్ లలో నా నటనకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి మరిన్ని మంచి అవకాశాలు అందుకోవాలని ఉంది. ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ నటిగా ప్రూవ్ చేసుకోవాలని కోరుకుంటున్నా. ప్రస్తుతం కొన్ని ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుగుతున్నాయి అన్నారు.



## మిరాయ్- బ్లాక్ స్వోర్డ్ గ్లింప్స్ లాంచ్

రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఎనిమిదేళ్ల విరామం తర్వాత వెండితెరపై మ్యాసీవ్ గా కమ్ బ్యాక్ ఇస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మిరాయ్'లో తన లేటెస్ట్ అవతార్‌తో సూపర్ హీరో యూనివర్స్ ని 'ది బ్లాక్ స్వోర్డ్'గా రిడిఫైన్ చేశారు. తేజ సజ్జా ది సూపర్ యోధగా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునారు. మనోజ్ మంచు పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ రివీల్‌లో, మేకర్స్ మంచు మనోజ్ ది బ్లాక్ స్వోర్డ్‌గా ఫస్ట్ లుక్ గ్లింప్‌ను లాంచ్ చేశారు. ఈ గ్లింప్స్ లో మంచు మనోజ్‌ను మునుపెన్నడూ చూడని ఇంటెన్స్, పవర్ ఫుల్ అవతార్‌లో కనిపించారు, ఒక స్ట్రెంజ్ వెపన్ తో ఊచకోత కోయడం నెక్స్ట్ లెవల్ లో వుంది. తన కమాండింగ్ ప్రజెన్స్, అతని పాత్ర బలం, బ్లాక్ స్వోర్డ్‌గా కథనంలో ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పోనీటైల్, స్టైలిష్ గడ్డంతో పొడవాటి జుట్టుతో, మనోజ్ పరిచయ సన్నివేశంలో లాంగ్ కోట్‌లో డెడ్లీగా, అదే సమయంలో అల్ట్రా-ఫ్యాషన్‌గా కనిపించారు. ఆ తర్వాత టీ-షర్ట్‌తో బ్లేజర్‌లో మరొక యాక్షన్-ప్యాక్డ్ సీక్వెన్స్ వచ్చింది. ఈ పాత్ర చిత్రానికి కొత్త కోణాన్ని జోడించి, నటుడిగా అతని వెర్సటాలిటీ, అంకితభావాన్ని చూపించింది. అతని పాత్ర యొక్క ప్రయాణం ప్రేక్షకులని లీనం చేస్తూ, సినిమా మొత్తం ప్రభావాన్ని పెంచుతుంది.

## ప్రముఖ నిర్మాత, సినీ పాత్రికేయుడు

### బి.ఎ.రాజు 3వ వర్ధంతి

బి.ఎ.రాజు...సినీ జర్నలిస్టుగా, పి ఆర్ ఓ గా, పత్రిక..వెబ్సైట్ అధినేతగా,నిర్మాతగా తనదైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి. తెలుగు సినీ పరిశ్రమలో 40 ఏళ్ళ పాటు నెంబర్ వన్ స్థానంలో చక్రం తిప్పటం ఆయనకే సాధ్యమైంది. సూపర్‌స్టార్ కృష్ణ నుంచి అందరి అగ్ర హీరోలతో పని చేసిన అనుభవం ఆయనకే సొంతం. అందరినీ కలుపుకునిపోతూ వివాదాలకు దూరంగా ఉంటూ అజాత శత్రువగా తనదైన మార్క్ క్రియేట్ చేశారు బి.ఎ.రాజు. సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పి ఆర్ ఓ గా సినీ కేరీర్ ని ఆరంభించిన బి.ఏ.రాజు ఆ తరువాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. ఆంధ్రజ్యోతి, జ్యోతి చిత్ర, ఉదయం, శివరంజని, వంటి దిన వార పత్రికలలో వివిధ హెూదాలలో పనిచేసిన పిమ్మట తన సతీమణి బి జయ సహచర్యంతో 1994 లో సూపర్ హిట్ వార పత్రిక స్థాపించి, తెలుగు సినీ వార్తాపత్రికలలో సంచలనం సృష్టించారు. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవకుండా 27 సంవత్సరాలపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు. అంతే కాకుండా క్రేజీ వరల్డ్ అనే మరో మ్యాగజైన్‌ను కూడా దశాబ్దకాలం పాటు సక్సెస్‌ఫుల్‌గా నడిపిన ఘనత ఆయనకే సొంతం. కేవలం సినీ జర్నలిస్టుగానే కాకుండా అగ్ర దర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్ లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్ కి మార్గదర్శకుడిగా నిలిచారు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇంఛార్జిగా పని చేసిన బి.ఎ.రాజు ఆయా చిత్రాల విజయాలకు దోహదపడ్డారు. చిత్ర పరిశ్రమలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధాన్ని ఏర్పర్చుకున్న అజాత శత్రువు బి.ఏ.రాజు. తెలుగు సినీ రంగం హైదరాబాద్ బదిలీ కావడంతో 2001 లో సూపర్ హిట్ అడ్మిస్ట్రేషన్ ఆఫీస్ కూడా హైదరాబాద్ కు షిఫ్ట్ చేసారు. ఈ ఏడాదే అయన నిర్మాతగా, ఆయన భార్య బి జయ దర్శకురాలిగా 'ప్రేమలో పావని కళ్యాణ్' అనే చిత్రంతో సూపర్‌హిట్ ఫ్రెండ్స్ బ్యానర్ మీద నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. చంటిగాడు, ప్రేమికులు, గుండమ్మ గారి మనవడు, సవాల్, ఆర్.జె.సినిమాస్ బ్యానర్‌పై లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. రాజు గారు ప్రారంభించిన ఇండస్ట్రీ హిట్ వెబ్ సైట్ ద్వారా, 6.5 లక్షల మందికి పైగా ఫాలోవర్స్ కలిగిన ఎంతో పాపులర్ అయిన ఆయన (ట్విట్టర్) ఎక్స్ అకౌంట్ ద్వారా పరిశ్రమకు సంబంధించిన వార్తా విశేషాలు ఎప్పటికప్పుడు ఆయన బృందం, బి.ఎ.రాజు టీమ్ ద్వారా అందిస్తున్నారు.




## గం..గం..గణేశా"లో సిక్స్ ప్యాక్ లుక్‌లో

తన ప్రతి సినిమాకు కథల ఎంపికలో కొత్తదనం చూపిస్తూ వస్తున్నారు యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ. ఈసారి "గం..గం..గణేశా" కోసం తన లుక్ కూడా మార్చేశారు. ఆయన ఫస్ట్ టైమ్ ఈ సినిమాలో సిక్స్ ప్యాక్ బాడీతో కనిపించబోతున్నారు. సిక్స్ ప్యాక్ తో తన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు ఆనంద్ దేవరకొండ. "గం..గం..గణేశా" యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా ఈ నెల 31న థియేటర్స్ లోకి రాబోతోంది. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం..గణేశా" ట్రైలర్ ను రేపు సాయంత్రం 4 గంటలకు విడుదల చేయబోతున్నారు. ఈ మంత్ ఎండ్ లో వస్తున్న చిత్రాల్లో ఒక కొత్త ప్రయత్నంగా "గం..గం..గణేశా" ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగిస్తోంది.



## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ లో మొదలైన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్ కి బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. టైటిల్ కి తగ్గట్టు అజిత్ ని మూడు డిఫరెంట్ వేరియేషన్స్ లో పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్ లో వైబ్రెంట్ అవుట్ ఫిట్స్, చేతినిండా టాటూస్, షేడ్స్ ధరించి ఎదురుగా వున్న వెపన్స్ తో అమెజింగ్ గా కనిపించారు అజిత్. మూడు లుక్స్ లో మూడు డిఫరెంట్ వేరియేషన్స్ తో మెస్మరైజ్ చేశారు. సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచిన ఈ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.




## 'రాజు యాదవ్' అందరినీ అలరిస్తుంది

**- పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి**

బుల్లి తెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి,



రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. తాజాగా గెటప్ శ్రీను, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిని కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంచుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. "గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్ లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్ళముందు కనబడతాడు. ఈ తరం కామెడీ నటుల్లో నాకు ఇష్టమైన నటుడు గెటప్ శ్రీను. ఇప్పుడు తను హీరోగా వస్తున్న సినిమా రాజు యాదవ్. ట్రైలర్ చూశాను. చాలా బావుంది. కొత్తదనం కనిపించింది. శ్రీను చూపించిన అభినయం మనల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, వినోదం పంచుతుంది. శ్రీనుని చూస్తుంటే నాకు గతంలో కామెడీ హీరో చలం గారు గుర్తుకువస్తారు. చలం గారిని ఆంధ్ర దిలీప్ కుమార్ అని పిలిచేవారు. మన గెటప్ శ్రీను కూడా నాకు అలానే అనిపిస్తారు. గెటప్ శ్రీను ప్రతిభకు హద్దులు లేవని అనిపిస్తుంటుంది. మే 24న విడుదలయ్యే రాజు యాదవ్ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్ననలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. శ్రీను ఆల్ ది వెరీ బెస్ట్'అని తెలియజేశారు మెగాస్టార్ చిరంజీవి.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144